అనుదినం... జనస్వరం
సూర్యాపేట
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



8 పేజీలు సెప్టెంబర్ 2023 www.navatelangana.com

ఉరకలేస్తున్న... యువరక్తం



అంకిరెడ్డి ఫౌండేషన్‌తో అంకురార్పణ

- సై యూత్‌కు సైసై అంటున్న యువత
- నియోజకవర్గ అభివృద్ధిలో చెరగని ముద్ర
- అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

'యువకులున్న చోట ఉత్సాహం ఉరకలేస్తుంది. కొత్త ఆలోచనలు, భావాలు ఉవ్వెత్తున ఎగసిపడతాయి.. అందుకే అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుంది అన్నాడు షేక్స్‌పియర్' ఆ కోవలోకి చెందిన వాడే హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి. ఉరకలేస్తున్న యువరక్తంతో నియోజకవర్గ అభివృద్ధిలో చెరగని ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్న శానంపూడి సైదిరెడ్డి ప్రస్థానంపై నవతెలంగాణ ప్రత్యేకథనం

నవతెలంగాణ-మఠంపల్లి

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని కృష్ణపట్టె మారుమూల గ్రామమైన గుండ్లపల్లిలో మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టాడు శానంపూడి సైదిరెడ్డి. ప్రాథమిక విద్య నుండి గ్రాడ్యుయేషన్ వరకు మఠంపల్లి, హుజూర్‌నగర్‌లో చదివి ఉన్నత చదువుల కోసం జమైకా వెళ్లాడు. ఉన్నత చదువులు పూర్తి చేసిన తర్వాత కొంతకాలం అక్కడే పలు వ్యాపారాలు చేసి మంచి స్థాయికి చేరాడు. రైతుకుటుంబ నేపథ్యంతో పాటు రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కావడంతో తల్లిదండ్రులు పేదల కోసం చేసిన సేవలు గుర్తించి, తండ్రి మరణానంతరం ఆయన పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి 'అంకిరెడ్డి ఫౌండేషన్' పేరుతో జమైకా దేశం నుండే ఇక్కడ సేవా కార్యక్రమాలు చేయడం మొదలు పెట్టాడు. రాజకీయాలపై మక్కువతో తిరిగి మన దేశానికి వచ్చిన సైదిరెడ్డి సైయూత్ పేరుతో ప్రత్యక్షంగా ప్రజల్లోకి వచ్చాడు. సై సై సైదన్న అంటూ ఊరూరా తనదైన ముద్ర వేసి యువతను చేరదీశాడు. వారికి కావాల్సిన కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు తోడ్పడ్డాడు. జాబ్‌మేళాలు నిర్వహించి అనేక మంది యువకులకు ఉద్యోగాలు, ఉపాధి లభించేలా కృషి చేశారు. ఈ తరుణంలో 2018లో ఎన్నికల రావటం అధికార పార్టీ నుండి టికెట్ తెచ్చుకోవడం జరిగింది. ఆ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనంతరం ఎంపీ ఎన్నికలకు వెళ్లడంతో మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో తిరిగి పోటీచేసి మంచి మెజార్టీతో గెలిచి ప్రజలతో, ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఔరా అనిపించుకున్నాడు. గెలిచిన నాటినుండి అభివృద్దే ధ్యేయంగా మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, ఒకరేమిటి అందరి మంత్రులతో నిత్యం తన నియోజకవర్గ





అభివృద్ధికి నిధులు ఇవ్వాలని పట్టుబట్టి పెద్ద మొత్తంలో నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన ఆర్డీవో కార్యాలయం, ఈఎస్ఐ ఆసుపత్రి, అడిషనల్ జిల్లా కోర్టు ఏర్పాటుకు కృషి చేశారు. స్వంతంగా అంకిరెడ్డి ఫౌండేషన్ ద్వారా 1500 మంది నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అయ్యేందుకు ఉచిత కోచింగ్, భోజన వసతి కూడా కల్పించడం జరిగింది.

ప్రభుత్వ నుండి వచ్చే ప్రత్యేక పథకాలేకాక, గ్రామాల అభివృద్ధి, ఎత్తిపోతల పథకాలు, రహదారులు, పాఠశాలు, దేవాలయాలు, ప్రజారోగ్యం వంటి అనేక కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించుకొని పనులు చేస్తూ ముందుకు సాగుతున్నాడు. ఇప్పటికే రూ.3,750కోట్లతో నియోజకవర్గాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశాడు. తన రాజకీయ జీవితంలో ప్రజలకు ఏనాడు దూరం కాననీ, సేవ చేస్తూనే ఉంటానని ఎప్పుడూ అంటుంటారు.

ఓ వైపు తన స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తూనే మరో వైపు ప్రభుత్వం ఇస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో అర్హులకు అందజేస్తూ ముందుకు వెళుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్, రైతు బీమా, రైతుబంధు, ఆసరా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారఖ్, దళితబంధు, బీసీబంధు, డబుల్‌బెడ్రూం ఇండ్లు, గృహలక్ష్మి, గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ, మిషన్ కాకతీయ, మిషన్‌భగీరథ, ఆరోగ్యలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి అనేక పథకాలను అమలు చేయడంలో మన నియోజకవర్గం ముందువరుసలో ఉందనడంలో సందేహంలేదు.



ఆర్డీవో కార్యాలయం



మూడున్నరేండ్లలో 30 ఏండ్ల అభివృద్ధి

● చింతల పాలెం సర్పంచ్ షేక్ ఆయేషా అమీర్ సాబ్

నవతెలంగాణ-చింతలపాలెం



చింతలపాలెం. మండల కేంద్రంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మూడున్నర ఏండ్లలో 30 ఏండ్ల అభివృద్ధి చేశారు. ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేశారు. ఆయన మాట తప్పని మనిషి. హామీ ఇస్తే తప్పనిసరిగా నిలబెట్టుకుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు వేశారు. మండల కేంద్రంలో కోటి 30లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం, రూ.4 కోట్లతో కస్తూరిబా పాఠశాల, రూ.40 లక్షలతో మన ఊరు -మన బడి, రూ. 50 లక్షలు, మిషన్ భగీరథ, రూ.30 లక్షలతో పొలాల్లో దారులకు, రూ.10 లక్షలతో గ్రామంలో మోటార్లు, బోర్లు, రూ.40 లక్షలతో వైకుంఠదామం, చెత్తసేకరణకోసం షెడ్లు, రూ.10 లక్షలు శానిటేషన్ కోసం కేటాయించారు.

ప్రజల కోసం పనిచేసే మనిషి : దొండపాడు సర్పంచ్ అన్నపురెడ్డి పద్మ వెంకటరంగారెడ్డి



మన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రజల కోసం పని చేసే మనిషి. అభివృద్ధిలో వారిని మించిన వారు వుండరు. ఆపదలో ఆదుకునేందుకు ముందుంటారు. దొండపాడు గ్రామ ప్రజల చిరకాల కోరిక బైపాస్ రోడ్డు, దొండపాడు రేవూరు రోడ్డు నిర్మాణం చేసి ప్రజల మన్ననలు పొందారు. దొండపాడు గ్రామంలో రూ.1.60 లక్షలు సిసి రోడ్లు నిర్మాణం, రూ.10 లక్షలతో మన ఊరు మన బడి, రూ.60 లక్షలు మిషన్ భగీరథ, రూ.50 లక్షలు పొలాల్లో దారులకు, రూ.15 లక్షలు గ్రామంలో మోటార్లు, బోర్లు, రూ. 40 లక్షలు వైకుంఠ థామం, సెగ్రిగేసన్ షెడ్లు రూ.13 లక్షలు శానిటేషన్ చేశారు.

కోట్ల రూపాయలతో అభివృద్ధి : పోలినేని శ్రీనివాసరావు, వైస్ఎంపీపీ



గత నాలుగేండ్ల కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా కోట్ల రూపాయల నిధులతో ఎమ్మెల్యే సైదిరెడ్డి అభివృద్ధి పనులు చేయించారు. మనమంతా గర్వపడే విధంగా పల్లె ప్రగతితో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుంది. బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో విప్లవాత్మకమైన మార్పులు సంభవించాయి. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది. సర్వాంగ సుందరంగా గ్రామాలు ముస్తాబవుతున్నయి. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికీ సురక్షితమైన తాగు నీరు అందుతుంది. నియోజకవర్గం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుంది. నియోజకవర్గంలో గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందాయి. ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి పనులే మళ్లీ ఎన్నికల్లో గెలిపిస్తాయి.



అభివృద్ధి పథంలో చింతలపాలెం

ఎమ్మెల్యే సైదిరెడ్డి వచ్చాక చింతలపాలెం మండలం అభివృద్ధి పథంలో నడుస్తోంది. అధిక నిధులు కేటాయించి అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశారు. మండల కేంద్రానికి రూ.30 లక్షలు, 15 గ్రామాలకు గ్రామానికి రూ.20 లక్షల చొప్పున రూ.3 కోట్లు కేటాయించారు. నీటి పారుదల కోసం అడ్లూరు, నక్కాగూడెం, శివగంగా లిఫ్ట్ మరమ్మతులు రూ.45 కోట్లు. మిషన్ కాకతీయలో భాగంగా మండల కేంద్రంలో రెండు చెరువులు, తమ్మారం చెరువు, శోభనాద్రి గూడెం గ్రామాలలో 2 చెరువులు మిషన్ కాకతీయ ద్వార రూ.80 లక్షలు కేటాయించారు. రైతు వేదికలకోసం చింతలపాలెం, దొండపాడు, కిష్టాపురం గ్రామాలకు మొత్తం రూ.66 లక్షలు, పల్లె ప్రగతి, రైతు బంధు, మనఊరు -మనబడి, చింతలపాలెం, తమ్మారం, దొండపాడు పాఠశాలలకు మొత్తం రూ.70 లక్షలు. కస్తూర్బా భవనం నిర్మాణం కోసం చింతలపాలెం రూ.4 కోట్లు, మహిళా అభ్యున్నతికి షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి, దళిత బంధు, కిష్టాపురం గ్రామంలో 62 మందికి, సిఎంఆర్ఎఫ్. చెక్కులు, డీఎంఎఫ్టీ, ఎస్డీఎఫ్ నిధులు, రేవూరు నుండి దొండపాడు, దొండపాడు బైపాస్ రోడ్డు 3 కోట్లు, కిష్టాపురం ఆర్అండ్ఆర్ సెంటర్ నుండి నక్కగూడెం 75 లక్షలు, తమ్మారం ఆర్అండ్ఆర్ సెంటర్ నుండి చింతిర్యాల వరకు రూ.50 లక్షలు. మండల కేంద్రం నుండి ముత్యాల వరకు బీటీ రోడ్డు మరమ్మతులు రూ.2 కోట్లు, వజినేపల్లి నుండి దొండపాడు, అంజని పరిశ్రమ వరకు రూ.2 కోట్లు, తమ్మారం ఆర్అండ్ఆర్ సెంటర్ నుండి పిక్లానాయక్ తండ వరకు రూ.50 లక్షలు కేటాయించి మండలాన్ని అభివృద్ధి చేశారు.

అభివృద్ధిలో దూసుకెళ్తున్న హుజూర్‌నగర్ పట్టణం

నవతెలంగాణ-హుజూర్‌నగర్







హుజూర్‌నగర్ ఎన్నికల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపొందిన అనంతరం పట్టణం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులతో పలుఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ అయిన ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేశారు. అదే విధంగా నియోజకవర్గ కేంద్రంలో మొత్తం నియోజకవర్గంలోని కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించడం కోసం ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేయించడం జరిగింది. అదేవిధంగా మహిళల కోసం పట్టణంలో ఎన్పిసి ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ప్రజలకు న్యాయస్థానం అందుబాటులో ఉండే విధంగా అడిషనల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు కృషి చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే నియోజకవర్గంలోని సుమారు 15 వందల మంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అంకిరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణతో పాటు భోజన వసతి కల్పించారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ కేంద్రంలో బీసీ గురుకుల బాలికల పాఠశాల సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల, మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కో ఎడ్యుకేషన్ వంటి వాటిని ఏర్పాటు చేయడమే కాకుండా పట్టణంలోని బాలికల బాలుర పాఠశాలలో సాంకేతికంగా అభివృద్ధి కోసం ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం కోసం నిధులను వెచ్చించడం జరిగింది. అదేవిధంగా పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో కిడ్నీ రోగులకు డయాలసిస్ చేయడానికి దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఐదు డయాలసిస్ యంత్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా రక్తనిధి కేంద్రానికి 1.25 కోట్లతో ఏర్పాటు చేయడం జరిగింది. హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్లో లో 196 లక్షల వ్యయంతో ప్రహరీ గోడల నిర్మాణం ,సీసీ గ్రౌండ్లో నిర్మాణం చేపట్టి రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించారు. అంతేకాకుండా నూతన మార్కెట్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. పట్టణంలో గ్రంథాలయ పాఠకుల కోరిక మేరకు శిథిలమైన గ్రంథాలయ భవనాన్ని తొలగించి నూతన గ్రంథాల ఏర్పాటుకు నిధులు వెచ్చించి నిర్మాణ పనులు చేపట్టారు. అతి త్వరలో పూర్తవుతుంది.అదేవిధంగా కృతజ్ఞత సభలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి 25 కోట్లు మంజూరు చేయించి రోడ్లు డ్రైన్లు నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. పలు అభివృద్ధి పనులు చేపట్టారు. నియోజకవర్గ కేంద్రంలో 3.50 కోట్లతో బంజారా భవన్ రైతు వేదికలకు నిధులు వెచ్చించి నిర్మాణాలు పూర్తి చేశారు. రామాలయం అభివృద్ధికి నిధులు వెచ్చించారు. బస్తి దావాఖానాలను ఏర్పాటు చేశారు. పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉన్న కూరగాయల మార్కెట్ , మటన్ మార్కెట్‌ను తరలించాలని ఉద్దేశంతో స్థానిక ఎస్ఎస్సీ క్యాంపులో నూతన మార్కెట్ ఏర్పాటు కోసం నిధులను వెచ్చించి పనులు చేపట్టారు. అదేవిధంగా స్థానిక యుపిఎస్ పాఠశాలలో ఆధునిక గదులు నిర్మాణ కోసం నిధులను మంజూరు చేయించడం జరిగింది త్వరలో పనులు చేపడతామన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి కోట్ల రూపాయల నిధులు పట్టణంలో సిసి రోడ్లకు డ్రైన్లకు మంజూరు చేయించి అభివృద్ధి చేశామన్నారు. అదేవిధంగా ఏడు కోట్ల రూపాయల పైగా గత 30 సంవత్సరాలలో జరగని అభివృద్ధి పనులను నాలుగు సంవత్సరాలలో చేసి చూపెట్టామన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా తన పని చేస్తున్నానన్నార పార్టీలకు అతీతంగా ప్రజలకు అండగా ఉంటున్నట్లు తెలిపారు. ఏడు కోట్లకు పైగానిధులతో పట్టణంలోని ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చామన్నారు. సింగల్ రోడ్డు గా ఉన్న లింగగిరి రోడ్డును డబుల్ రోడ్డు గా మార్చామన్నారు. హుజూర్ నగర్ పట్టణ కేంద్రాన్ని సుందరీ కరణ కోసం కోట్ల రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. స్థానికుడిగా ఈ ప్రాంత వాసిగా నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల లో ఉన్నటువంటి 141 గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేశానన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను సమయాన్ని వెచ్చిస్తూ అన్ని రంగాల్లోనూ నియోజకవర్గం అభివృద్ధి అయ్యేవిధంగా జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి , ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ వివిధ ప్రభుత్వ అధికారుల సహకారంతో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశానన్నారు.

సైదిరెడ్డి ఎన్నికైన తర్వాతనే లింకురోడ్లు అభివృద్ధి

● బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్ రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్ నగర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే సైదిరెడ్డి ఎన్నికైన అనంతరం గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాడని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. ముఖ్యంగా పట్టణంలో ప్రధాన రహదారితో పాటు లింకు రహదారుల నిర్మాణం చేపట్టాడన్నారు. దీంతో పట్టణ ప్రజలకు ప్రయాణానికి సౌకర్యవంతంగా మారిందన్నారు. సుమారు 6 కోట్ల పైగా రూపాయల వ్యయంతో లింగగిరి రోడ్డులో నూతన రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా మూడు కోట్ల 50 లక్షల రూపాయలతో నియోజకవర్గం కేంద్రంలో గిరిజనుల బంజారా భవన్ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజల చిరకాల కోరికైన ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు ఈఎస్ఐ వైద్యశాల ఏర్పాటు బస్తీ దవకానల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరపతి సంఘం గోడౌన్ నిర్మాణానికి 3 గుంటల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. హుజూర్‌నగర్ పట్టణ పరిధిలో అసంపూర్తిగా ఆగిపోయిన మోడల్ కాలనీ నిర్మాణం పనుల కోసం 30 కోట్లు నిధులను ప్రభుత్వం నుండి తీసుకువచ్చాడన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి వైద్య సేవల కోసం సి ఎం ఆర్ ఎఫ్ రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ పేదలకు అండగా ఉన్నారన్నారు. అర్హులందరికీ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయానికి కృషి చేశాడన్నారు. ఈ విధంగా పట్టణాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తూ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు.

హుజూర్‌నగర్ అభివృద్ధి ప్రదాత సైదిరెడ్డి

- అభివృద్ధి మాంత్రికుడిగా నియోజకవర్గ చరిత్రలో నిలిచిపోయిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుంచి అభివృద్ధి ప్రదాత గాను అభివృద్ధి మాంత్రికుడు గాను నియోజకవర్గం చరిత్రలో ఎమ్మెల్యే సైదిరెడ్డి నిలిచిపోయారు. నియోజకవర్గం ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని ఆయన సంపాదించుకున్నారు. శాసనసభ్యులుగా ఎన్నికైనప్పటినుండి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారు . నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో పర్యటిస్తూ గ్రామాలలో ఉన్న సమస్యలను గ్రామస్తుల ద్వారా అడిగి తెలుసుకుంటూ అవి పరిష్కారం అయ్యేంతవరకు పనిచేయటం ఆయన ప్రత్యేకతగా నిలిచింది . అందువల్ల నియోజకవర్గ పరిధిలో ఆయన ప్రత్యేక గుర్తింపును దక్కించుకున్నాడు అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృషి సారించి ప్రభుత్వ నుండి నిధులను మంజూరు చేయించి పనులను పూర్తి చేశాడు ముఖ్యంగా ఆయా గ్రామాలలో రోడ్లు డ్రైన్ల నిర్మాణం మంచినీటి సదుపాయం విద్యుత్తు పాఠశాలల అభివృద్ధి సాగునీటి పథకాలు గ్రంథాలయాలు, దేవాలయాల లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృషిని సారించారు. నియోజకవర్గంలో ఉన్న ఎస్సీ ఎస్టీ మైనారిటీ బిసి బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను వారికి అవినీతికి తావు లేకుండా చేరే విధంగా కృషి చేశారు. రైతులు పండించిన పంటలకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించడం జరిగింది. అంతేకాకుండా నియోజకవర్గ వ్యాపితంగా అర్హులైన వారికి పెన్షన్లు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించి గ్రామీణ పట్టణ ప్రాంతంలో పేదలకు భరోసా కల్పించి న్యాయం చేసి ఆయా కుటుంబాలతో విడదీయరాని బంధాన్ని ఏర్పరుచుకున్నారు. అంతేకాకుండా నియోజకవర్గ పరిధిలోని 141 గ్రామపంచాయతీలలో 80 శాతం బీఆర్ఎస్ పార్టీ గెలవడానికి కృషి చేశారు గ్రామ పంచాయతీల పరిధిలో పార్టీని బలోపేతం చేశారు .నియోజకవర్గ అభివృద్ధికి రూ.3750 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి వివిధ అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశారు. వీటిలో నీటిపారుదల రంగానికి రూ.1639 కోట్లు వెచ్చించి పనులు పూర్తి చేశారు. చాలా కాలంగా ఆయకట్టు చివరి భూములకు నీరు అందుతా లేదని విషయాన్ని గ్రహించి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ జాన్ పాడు బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ పరిధిలో ముత్యాల జాన్ పాడు బ్రాంచ్ కెనాల్ పరిధిలో రూ.340 కోట్ల తో సిసి లైనింగ్ పనులు చేపట్టి పూర్తి చేయించారు. మిషన్ కాకతీయ పథకం కింద నియోజకవర్గంలోని 126 చెరువుల అభివృద్ధికోసం రూ.58 కోట్ల 82 లక్షల రూపాయల పనులు చేపట్టి పూర్తి అయ్యేవిధంగా కృషి చేశారు. ఉప ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని 141 గ్రామ పంచాయతీలకు రూ.26.80 కోట్లు ఏడు మండలాల అభివృద్ధికి ఒకటి పాయింట్ 50 కోట్లు హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి 25 కోట్లు నేరేడుచర్ల మున్సిపాలిటీకి 15 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేయించారు. నియోజకవర్గం లోని మొత్తం 24 రైతు వేదిక నిర్మాణానికి రూ.5.28 కోట్లు మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేశారు. అన్ని గ్రామ పంచాయతీలలో ట్రాక్టరు, మంచినీటి ట్యాంకరు, నర్సరీ డంపింగ్ యార్డులు వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ఏడు మండలాల్లో 87 పాఠశాలల అభివృద్ధికి రూ.16.81 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేశారు. దళిత బంధు పథకం ద్వారా పాలకీడు చింతలపాలెం మండలాలకు చెందిన 100 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల రూపాయల చొప్పున రూ.10 కోట్లను మంజూరు చేయించారు . నియోజకవర్గంలోని 141 గ్రామపంచాయతీలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు కోసం డిఎం ఎఫ్ డి నిధుల ద్వారా రూ.3.41 కోట్లు మంజూరు చేయించారు. పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద గతంలో నిర్మాణం చేపట్టి మధ్యలో ఆగిపోయిన మోడల్ కాలనీలో 1008 ఇండ్ల నిర్మాణం పూర్తి కోసం కోసం ప్రభుత్వం నుండి రూ.30 కోట్లు మంజూరు చేయించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పేద ప్రజలు అనారోగ్య కారణాల వలన మెరుగైన వైద్య సేవలు పొందిన తర్వాత వారికి ఆర్థికంగా ఉపయోగపడాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2018 నుండి 2023 వ సంవత్సరం వరకు నియోజకవర్గ వ్యాపితంగా 2787, మంది లబ్ధి దారులకు 11 కోట్ల 16 లక్షల 92 వేల ఐదు వందల నలభై రూపాయలు మంజూరు చేయించి వారికి ఆర్థికంగా చేయూత అందించారు. మరో 158 మంది లబ్దిదారులకు అత్యవసర పరిస్థితిలో ఎల్ఓసి లెటర్ల ద్వారా ప్రాణాలను కాపాడడం జరిగింది అదేవిధంగా నియోజకవర్గంలో శిథిలావస్థలో ఉన్న ఏడు ప్రసిద్ధ దేవాలయాలకు రూ.3.56 కోట్ల సి జి ఎఫ్ నిధులు మంజూరు చేయించారు. నియోజకవర్గంలో దీప దూప నైవేద్యం పథకం ద్వారా 20 దేవాలయాలను ఎంపిక చేసి నిత్యం పూజా కార్యక్రమాలు జరిగేలా చూడడం జరిగింది. హుజూర్ నగర్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి 100 పడకల సామర్థ్యాన్ని పెంచి ఆధునిక పరికరాలు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రతిరోజు 300 మందికి పైగా ఓపీలను చూడడమే కాకుండా నెలకు 100 కాన్పులు, 25 శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి. డయాలసిస్ కేంద్రం ,రక్త నిధి కేంద్రం ఏర్పాటుకు 1.29 కోట్లు మంజూరు చేయించారు. నియోజకవర్గ పరిధిలోని పరిధిలోని 34 నూతన గ్రామ పంచాయతీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మేళ్లచెరువు నేరేడుచర్ల, మఠంపల్లి, హుజూర్ నగర్, గరిడేపల్లి. గడ్డిపల్లి తదితర ప్రాంతాలలో గిరిజన గురుకుల బీసీ గురుకుల, సాంఘిక సంక్షేమ బాలికల, సాంఘిక సంక్షేమ బాలుర, మైనారిటీ గురుకుల ,కస్తూర్బా బాలికల, మోడల్ స్కూల్ కో ఎడ్యుకేషన్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ కో ఎడ్యుకేషన్ తదితర 12 పాఠశాలలు కళాశాల ఏర్పాటుకు కృషి చేశారు.









నూతన రోడ్ల నిర్మాణంతో హుజూర్‌నగర్ పట్టణం కళకళ

- మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని 28 వార్డులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులతో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి తెలిపారు. ప్రధానంగా పట్టణంలో అన్ని వార్డులలో నూతన రోడ్ల నిర్మాణం నిర్మాణం మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా మంచినీటి సరఫరా వీధిలైట్ల ఏర్పాట్లు వీధులలో అపరిశుభ్రతకు తావు లేకుండా నిత్యం అన్ని వార్డులలో చెత్తను సేకరించే ఆటోలను సిబ్బందిని ఏర్పాటు చేసి నిత్యం చెత్తను సేకరిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నట్లు ఆమె తెలిపారు. హుజూర్ నగర్ లో హైవే రోడ్ లైన్ డ్రైనేజీ నిర్మాణానికి 9 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు ఇప్పటికే 30 లక్షలు నిధులతో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేశామన్నారు. సీఎం కేసీఆర్ మంజూరు చేసిన 25 కోట్ల రూపాయలతో పట్టణంలో నూతన రోడ్లు నిర్మాణం చేపట్టామన్నారు. ఎన్ఎస్పీ క్యాంపులో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులకు శంకుస్థాపన జరిగిందనీ, పనులు జరుగుతున్నాయని త్వరలో పూర్తి అవుతుందన్నారు. అదేవిధంగా మున్సిపల్ పాలకవర్గం సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి తగిన ప్రణాళికలు వేస్తూ ముందుకెళ్తున్నామన్నారు. అభివృద్ధి విషయంలో ఎటువంటి రాజీ లేకుండా పనిచేస్తున్నట్లు ఆమె తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో రూ.8 కోట్ల 40 లక్షల వ్యయంతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం చేస్తున్నామనీ, పనులు చివరి దశలో ఉన్నాయన్నారు..

మండల పరిధిలో ముఖ్య సమస్యలు పరిష్కారం

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఎన్నికైన తదుపరి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పర్యటించి ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను తాను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఆ సమస్యల పరిష్కారం కోసం ఆయన కృషి చేశాడని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి అన్నారు ముఖ్యంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో పర్యటించడం వల్ల గ్రామాలలో నెలకొన్న సమస్యలపై అవగాహన వచ్చిందన్నారు గ్రామాలలో రైతు వేదికల నిర్మాణం గ్రామపంచాయతీ అభివృద్ధికి ట్రాక్టర్ల కొనుగోలు నీటి ట్యాంకర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు వీధిలైట్లు క్రీడా ప్రాంగణాలు సమకూర్చారన్నారు. అన్ని గ్రామాలలో రోడ్ల నిర్మాణాలకు ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్లడానికి కావలసిన రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించి రోడ్లు వంతెనలు నిర్మించి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించాడన్నారు. పట్టణ కేంద్రంలో నూతన మార్కెట్ కమిటీని ఏర్పాటు చేయడమే కాకుండా మార్కెట్ అభివృద్ధికి మార్కెట్ కమిటీలు 198 లక్షల రూపాయల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మించాడని, సీసీ గ్రౌండ్లో నిర్మాణం కూడా చేయించడం జరిగిందని తెలిపారు. గురుకుల పాఠశాలలు మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డి ఎం ఎఫ్ టి నిధుల నుండి రోడ్ల నిర్మాణం అంగన్వాడీ భవనాల నిర్మాణం గ్రామీణ ప్రాంతంలో అగ్రి కల్చర్ గోడౌన్లు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. శ్రీనివాస పురం లింగగిరి, బూరుగడ్డ గ్రామాలలో రైతు వేదికలు నిర్మాణం చేయడం జరిగిందన్నారు హుజూర్నగర్ పట్టణ కేంద్రంలో ఆసుపత్రులు డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇంటర్నల్ రోడ్లు లింకు రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించడం జరిగిందని, ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని, రైస్ మిల్లర్లతో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూశాడన్నారు.

నవతెలంగాణ













ఎమ్మెల్యే సైదిరెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల దృశ్య మాలిక























రైతు బాంధవుడు ఎమ్మెల్యే సైదిరెడ్డి

● మన్నెం శ్రీనివాసరెడ్డి ,సర్పంచ్ మఠంపల్లి



నవతెలంగాణ-మఠంపల్లి

రైతు బిడ్డ రైతు బాంధవుడు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి. నియోజకవర్గంలో రైతాంగ సమస్యలు దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి సాగర్ ఎడమ కాలువ చివరి భూములకు నిరంధించి బీడు భూములను సాగులోకి తేవాలనే లక్ష్యంతో మంత్రులను ముఖ్యమంత్రిని మెప్పించి ఒప్పించి 2000 కోట్లతో లిఫ్ట్ ల నిర్మాణం మరమ్మతులు చేపట్టి వేలాది ఎకరాల భీముడు సాగులోకి తెచ్చారు.ఎన్నో ఏళ్లుగా సాగర్ ఎడమకాల పరిధిలోని కాలువలకు లైనింగ్ పాడైపోయి కాలువల్లో నీరు సరిగా పారకపోవడంతో రైతులు పడుతున్న బాధలను గుర్తించి 279 కోట్లతో జాన్‌పహాడ్ ముక్త్యాల మేజర్ కాల్వ లైనింగ్ పనులు చేపట్టారు. ఇదే విషయాన్ని ఇటీవల సూర్యాపేటలో జరిగిన ప్రగతి నివేదిక సభలో ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు స్వయంగా మాట్లాడినారు. అంటే ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రజల కోసం ఎంత తపించిపోతున్నాడో అర్థం చేసుకోవచ్చు.

రానున్న ఎన్నికల్లో 50 వేల మెజార్టీ దాటుతుంది

● బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య



నవతెలంగాణ-మఠంపల్లి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే సైదిరెడ్డి 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలవబోతున్నారు.అందుకు నిదర్శనం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం నియోజకవర్గానికి వచ్చే క్రమంలో నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి నుండి వేలాదిమంది ప్రజలు,యువకులు నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛందంగా హుజూర్‌నగర్ వరకు ఏడు గంటల పాటు సాగిన యాత్రలో పాల్గొన్న తామే ఇందుకు నిదర్శనం.నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు ఆపద వచ్చినా, అకాల మరణం చెందినా బాధలు పడుతున్నారని తెలిసిన వెంటనే స్పందించి తన వంతు సహకారం అందించగల గొప్పమనిషి ఎమ్మెల్యే. నియోజకవర్గంలో రూ.కోట్ల సీఎంఆర్ఎఫ్ ఫండ్స్ ఇప్పించిన ఘనత ఆయ నది.వృద్ధులకు ఇంటి పెద్దకొడుకు లాగా, చిన్నలకు అన్నలాగా నేనున్నానని భరోసా ఇచ్చే భారీ గుణం గల మంచి మనిషి.అలాంటి మనిషిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు మనందరం కృషి చేయాలి.

సైదిరెడ్డి ఎమ్మెల్యే అయినప్పటి నుంచి గ్రామాల రూపురేఖలు మారాయి

● లక్ష్మీపురం సర్పంచ్ కుసుమ

వెంకటమ్మ శ్రీనివాసరెడ్డి



గ్రామాలు, పట్టణాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. గత ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు పెట్టిన దాఖలాలు లేవు. పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ప్రతి గ్రామమూ అభివృద్ధి పథంలో నిలిచేలా కృషి చేయడం సంతోషకరం. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, వైకుంఠదామాలు, మిషన్ భగీరథ నీళ్ల తదితర మౌలిక సదుపాయాలు కల్పించడంతో గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. కాలుష్యంలేని వాతావరణం అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ మంచి ఆలోచన చేసి ఆచరణలో పెడుతున్నారు. అనేక పథకాలను అమలు చేస్తూ బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తున్నారు. మరో మారు ఎమ్మెల్యేగా ఎన్నికైతే మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంది.

శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారంతోనే అభివృద్ధి

● గరిడేపల్లి ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్



హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహాయ సహకారంతో మండల అన్ని రంగంలో అభివృద్ధి సాధించిందని ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఎంపీపీ పదవి జనరల్ అయినప్పటికీ మండలంలోని బీసీల అధికంగా ఉండడంతో తనను ఎంపీపీని చేయటంతో బీసీలకు మండలంలోని పెద్ద పీట వేశారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలు సర్పంచులు ఎంపీటీసీలు అందించిన సహకారంతో మండల అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. ప్రజలు తనకి ఇచ్చిన అవకాశాన్ని ఎమ్మెల్యే ఆశీస్సులతో సద్వినియోగం చేసుకున్నట్లుగా తెలిపారు. మండలంలో ఇక అనేక సమస్యలు ఉన్నాయని వాటిని కూడా సాధ్యమైనంత తొందరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మరో మారు సైదిరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైతే హుజూర్‌నగర్ మండల రూపురేఖలే మారిపోతాయని, అభివృద్ధిలో వెనుకకు తగ్గేదేలేదని అన్నారు.

c m y k

పాలకీడు మండలంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి

- ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో సుదీర్ఘ సమస్యలకు పరిష్కారం
- నవతెలంగాణతో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి





నవతెలంగాణ-పాలకవీడు

హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో 2016లో నూతనంగా ఏర్పడిన పాలకీడు మండలం సమగ్రాభివృద్ధి జరుగుతోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి స్పష్టం చేశారు. నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ... మండలంలో జరిగిన అభివృద్ధిని గణాంకాలతో వివరించారు.

రూ.180 కోట్ల నిధులతో జాన్‌పాడు లిఫ్ట్ పథకం

నాగార్జునసాగర్ ఎడమ కాలువ పదవ నెంబర్ జాన్ పహాడ్ మేజర్ చివరి ఆయకట్టు రైతాంగానికి ఈ ఎత్తిపోతల పథకం సంజీవనిలా మారనుంది. హుజూర్‌ణగర్ ఉప ఎన్నికల ఫలితాల అనంతరం ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఈ పనులు జరుగుతున్నాయి. కృష్ణానది పరివాహక ప్రాంతమైన నర్లింగలగూడెంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుంది. సుమారు మండలంలోని 10 గ్రామాల రైతాంగానికి సాగునీటి కష్టాలు ఈ ప్రాజెక్టు ద్వారా తీరనున్నాయి. మారుమూల గ్రామాలైన, ఎక్కువగా గిరిజన రైతాంగం ఉన్న ఈ ప్రాంతంలో ఏ ఒక్క ఎకరం నీరందక ఎండిపోకూడదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే ఈ లిఫ్టును ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

రూ.18.22 కోట్లతో చెక్ డ్యామ్ ల నిర్మాణం

మండలంలో ప్రవహిస్తున్న మూసీ నదిపై సింగారం గ్రామం వద్ద ఒకటి, శూన్య పహాడ్ వద్ద మరో చెక్ డ్యామ్, రాఘవపురం వద్ద ప్రవహిస్తున్న వేములూరి వాగుపై మరో చెక్ డ్యామ్ లను నిర్మించాం. తద్వారా మండలంలో గ్రౌండ్ వాటర్ పెరిగి రైతుల బోరుబావులు సమృద్ధిగా నడుస్తున్నాయన్నారు.

రైతు వేదికల నిర్మాణం :- మండలంలోని గుడిగుంట్ల పాలెం, బొత్తలపాలెం, జాన్ పహాడ్ గ్రామాల్లో 66 లక్షల వ్యయంతో మూడు రైతు వేదికలను నిర్మించాం. ఆయా గ్రామాలను క్లస్టర్లుగా విభజించి వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి రైతాంగానికి సేవలు అందిస్తున్నాం.

రూ.2.5 కోట్లతో మన ఊరు మనబడి కార్యక్రమం

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మన ఊరు మనబడి కార్యక్రమం కింద మండలానికి రెండున్నర కోట్లు మంజూరయ్యాయి. పది ప్రాథమిక, రెండు ఉన్నత పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులను ఏర్పాటు చేసాం. వీటితోపాటు మూడున్నర కోట్ల రూపాయలతో మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలను అన్ని సౌకర్యాలతో సువిశాలంగా నిర్మించాం.





33 దళితబంధు యూనిట్లు :- మండలంలోని కోమటికుంట గ్రామంలో ఎమ్మెల్యే చొరవతో 33 దళిత బంధు యూనిట్లు మంజూరయ్యాయి. లబ్ధి పొందిన దళిత కుటుంబాలు వారు ఎంచుకున్న యూనిట్ల ద్వారా ఉపాధి పొందుతూ ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. ఈ పథకం అమలు తీరును ఎమ్మెల్యే అధికారుల సమక్షంలో పరిశీలించారు.

నూతన పంచాయతీలకు నిధులు : మండలంలో నూతనంగా ఏర్పడిన ఏడు గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. దీంతో గిరిజనులు స్వయం పాలన దిశగా అడుగులు వేశారని గుర్తు చేశారు. వీటితోపాటు అన్ని గ్రామపంచాయతీలకు 2.90 కోట్లతో ట్రాక్టర్లు, గ్రామపంచాయతీలో పార్కుల నిర్మాణం కోసం 1.32 లక్షలు, స్మశాన వాటిక నిర్మాణం కోసం 2.68 కోట్లు, డంపింగ్‌యాడ్‌ల కోసం 30.80 కోట్లు కేటాయించి నిర్మాణం చేపట్టాంజ రాష్ట్ర దేవాదాయ శాఖ నుండి మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ బొత్తల పాలెంలో 80 లక్షల రూపాయలు కేటాయించి రామాలయం, శివాలయం నిర్మాణ సముదాయాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. మండలంలో సుదీర్ఘ చరిత్ర గలిగిన పవిత్ర జానపాడు దర్గా అభివద్ధికి 50 లక్షల కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం క్షేత్రస్థాయికి పార్టీలకతీతంగా చేరవేశామన్నారు. ఉప ఎన్నికల్లో శానంపూడి సైదిరెడ్డి గెలుపుతో సీఎం ఇచ్చిన స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ప్రతి గ్రామానికి 20 లక్షలు, మండల కేంద్రానికి 30 లక్షలతో అభివృద్ధి జరిగిందన్నారు. మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో సమగ్ర మౌలిక వసతుల కల్పన చేసామన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీలు, ప్రధాన రహదారుల విస్తరణ తదితర నిర్మాణాలు కండ్ల ముందు ఉన్నాయన్నారు.

గ్రామాల వారిగా అభివృద్ధి నివేదిక :- బొత్తలపాలెం 3.15కోట్లు, అలింగాపురం 1.20కోట్లు, పాలకీడు 1.25 కోట్లు, గుండ్లపాడు1.20 కోట్లు, గుడుగుంట్ల పాలెం 1.30కోట్లు, మూసి ఒడ్డు సింగారం 1.30కోట్లు, ఎల్లాపురం 1.45కోట్లు, సజ్జాపురం 1.10కోట్లు, నాగిరెడ్డిగూడెం 1.60కోట్లు, హనుమయ్య గూడెం 80లక్షలు, కోమటికుంట 4.05కోట్లు, బెట్టెతండా 1.53 కోట్లు, దేవుల తండా 74లక్షలు, చెరువు తండ 60లక్షలు, జాన్ పహాడ్ దర్గా 1.80కోట్లు, జానపాడు 3.0కోట్లు, శూన్య పహాడ్ 1.90కోట్లు, రావి పహాడ్ 79లక్షలు, మహంకాళి గూడెం 64లక్షలు, గుండెబోయిన గూడెం 60లక్షలు, రాఘవాపురం 94లక్షలు, మేగడం పహాడ్ తండా 91 లక్షల నిధులతో అభివృద్ధి పరిచినట్లు తెలిపారు. ఈ అభివృద్ధి నిధుల కేటాయింపులు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవడం వలన సాధ్యమైందన్నారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని గ్రామపంచాయతీలకు ఎమ్మెల్యే సైదిరెడ్డి సారథ్యంలో మహర్దశ పట్టిందన్నారు. దీనికి నిదర్శనం గ్రామాల అభివృద్ధి అన్నారు.

నేరేడుచర్ల అభివృద్ధికి ఎమ్మెల్యే సైదిరెడ్డి కృషి

- నేరేడుచర్ల మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు



నవతెలంగాణ-నేరేడుచర్ల

నూతనంగా ఏర్పాటైన నేరేడుచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. సుమారు 15 కోట్ల ఎస్ డి ఎఫ్ నిధులతో మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు వేశారు. మునిసిపాలిటీ పరిధిలోని జాన్‌పహాడ్ రోడ్, పాత నేరేడుచర్ల రోడ్డు రాంపురం రోడ్లను వెడల్పు చేస్తూ సెంట్రల్ లైటింగ్ స్టోర్మ్ వాటర్ డ్రైనేజీ పనులు ప్రస్తుతం శరవేగంగా నడుస్తున్నాయి. కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులు దాదాపు ముగింపు దశలో ఉన్నవి. మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డు రామపురం నందు 13 లక్షల వ్యయంతో బస్తీ దవాఖాన నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చారు. 26 లక్షల రూపాయల నిధులతో శానిటేషన్ వాహనాలు, ఫాగింగ్ మిషన్ కొనుగోలు చేశారు. 5 లక్షల రూపాయలతో సెంట్రల్ లైటింగ్ పోల్స్ నకు స్ట్రీప్ లైటింగ్ ఏర్పాటు చేశారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన ఉత్తమ మున్సిపాలిటీ లలో నేరేడుచర్ల మున్సి పాలిటీకి ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డు పొందినది. 2.56 కోట్ల పిఎంజిఎస్‌వై నిధులతో నేరేడుచర్ల మండలంలోని కందుల వారిగూడెం నుండి రోల్లవారిగూడెం తారు రోడ్ నిర్మాణం పూర్తి. కొత్తగూడెం నుండి బక్కయ్య గూడెంకు 82 లక్షల డీఎంఎఫ్టి నిధులు తో తారు రోడ్డు నిర్మాణం చేశారు. రామగిరి ఆర్ బి రోడ్ నుండి పులగం బండ తండాకు రెండు కోట్ల 25 లక్షల ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధులతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది. 42 లక్షల డీఎంఎఫ్టీ నిధులతో పెంచికల్ దిన్న నుండి బూర్గుల తండాకు డొంకదారి నిర్మాణం. రెండు కోట్ల 87 లక్షల ఎంఎంఆర్ నిధులతో నేరేడుచర్ల నుండి దాచారం రోడ్డు పునర్నిర్మాణం. మండలంలోని దిర్శించర్ల, చిల్లేపల్లి, జానలదిన్నె, కల్లూరు గ్రామాల్లో రైతు వేదికలు నిర్వహించి రైతులను సమన్వయ పరుస్తూ రైతులకు లబ్ధి చేకూరే విధంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ లైన దిర్శించర్ల, పెంచికల్ దిన్న గ్రామాల్లో సుమారు రెండు కోట్ల 50 లక్షలు తో పూర్తిగా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టారు.

అభివృద్ధిలో మేటి నేరేడుచర్ల

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్



నవతెలంగాణ- నేరేడుచర్ల

నేరేడుచర్ల మండల రూరల్ ప్రాంతంలో ఎమ్మెల్యేగా సైదిరెడ్డి వచ్చిన తర్వాతనే త్వరితగతిన అభివృద్ధి జరిగింది. గత పాలకుల పాలనలో నిర్లక్ష్యానికి గురై, అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేడు సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లతో కళకళలాడుతున్నాయి. ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబంలో ఏదో ఒక సంక్షేమ పథకం అందించిన ఘనత ఎమ్మెల్యే సైదిరెడ్డికే దక్కుతుంది. కష్టం వచ్చిన ప్రతిసారి నేనున్నానంటూ ప్రతి పేదవాడికి దగ్గరయ్యారు. మండలంలోని అత్యధికంగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు ఇప్పించారు. ఎంతోమందికి ఎల్ఓసి లు అందించిన ఘనత సైదిరెడ్డి కె దక్కుతుంది. ఒకసారి చూసి పలకరిస్తే తిరిగి కలిసినప్పుడు అతని పేరుతో పిలిచే గొప్ప మనసున్న వ్యక్తి మన సైదిరెడ్డి. ప్రస్తుతం మండలంలో అభివృద్ధి సంక్షేమం జోడెడ్ల వలే పరిగెడుతున్నాయన్నారు. అలాంటి వ్యక్తిని మరల మన హుజూర్నగర్ ప్రజలు ఆదరించి గెలిపించుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందన్నారు. మండలంలోని అభివృద్ధి పనుల కోసం రూ. 2.56 కోట్ల పి ఎం జి ఎస్ వై నిధులతో నేరేడుచర్ల మండలంలోని కందుల వారి గూడెం నుండి రోల్లవారిగూడెం తారు రోడ్ నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. కొత్తగూడెం నుండి బక్కయ్య గూడెంకు 82 లక్షల డీఎంఎఫ్టి నిధులు తో తారు రోడ్డు నిర్మాణం చేశారు. రామగిరి ఆర్ బి రోడ్ నుండి పులగం బండ తండాకు రెండు కోట్ల 25 లక్షల ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధులతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది. 42 లక్షల డీఎంఎఫ్టీ నిధులతో పెంచికల్ దిన్న నుండి బూర్గుల తండాకు డొంకదారి నిర్మాణం చేపట్టారు. రెండు కోట్ల 87 లక్షల ఎంఎంఆర్ నిధులతో నేరేడుచర్ల నుండి దాచారం రోడ్డు పునర్నిర్మాణం చేయడం జరిగింది. మండలంలోని దిర్శించర్ల, చిల్లేపల్లి, జానలదిన్నె, కల్లూరు గ్రామాల్లో రైతు వేదికలు నిర్మించారు. రైతులను సమన్వయపరుస్తూ రైతులకు లబ్ధి చేకూరే విధంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

అభివృద్ధికి నిలయం గరిడేపల్లి మండలం

● ఎమ్మెల్యే సైదిరెడ్డి కృషితో పరుగులు పెడుతున్న అభివృద్ధి

నవతెలంగాణ-గరిడేపల్లి

గరిడేపల్లి అన్నిరంగాల్లోనూ అభివృద్ధి సాధించే దిశగా గరిడేపల్లి మండలం ముందడుగు వేస్తుంది. 1987లో అప్పటి ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రి ఎన్టీఆర్



ఏర్పాటు చేసిన మండలం వ్యవస్థలో భాగంగా గరిడేపల్లి మండలంగా మారింది . మొదట 18 గ్రామపంచాయతీలతో ఏర్పడ్డ గరిడేపల్లి మండలం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం కేసీఆర్ పాలనలో పెరిగిన గ్రామపంచాయతీలతో 32 గ్రామ పంచాయతీలతో మండలంగా నిలిచింది. మండలంలోని నలదిక్కుల్లో గిరిజన తండాలు అభివృద్ధికి నోచుకోని ఆవాస గ్రామాలు ఉన్నాయి. మారుతున్న కాలానుగుణంగా మండలం ఉమ్మడి రాష్ట్రంలో కాస్త నెమ్మదిగా అభివృద్ధి చెందంగా నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అభివృద్ధి అన్ని రంగాల్లోనూ పుంజుకుంది. అభివృద్ధిలో వేగంగా పెరగడంతో గరిడేపల్లి మండలం గత మూడేళ్లలో రూపురేఖలు మార్చుకుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న గరిడేపల్లి మండలం మూడేళ్ల క్రితం అధికార పార్టీకి చెందిన శానంపూడి సైదిరెడ్డి శాసనసభ్యులుగా విజయం సాధించడం గరిడేపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ అధికార పార్టీకి చెందిన వారు కావడంతో మండలం మరింత అభివృద్ధి సాధించేందుకు అవకాశం కలిగింది .గరిడేపల్లి మండలంలోని బీసీ ఓటర్లు అధికంగా ఉండటం ఎంపీపీ బీసీకి చెందినవారు కావడంతో ఎంపీపీ భర్త మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్‌కు ఎమ్మెల్యేతో ఉన్న సత్సంబంధాలతో అధిక మొత్తంలో నిధులు సమకూర్చికునేందుకు అనుకూల పరిస్థితులు నెలకొన్నాయి .దీంతో మండలంలోని అన్ని గ్రామాలు కొత్తగా గ్రామపంచాయతీలుగా ఏర్పడడం, గిరిజన తండాలు సైతం అభివృద్ధి బాటలో నిలిచాయి. గరిడేపల్లి మండలంపై ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టడంతో నిధులు వరదలాగా వచ్చాయి. వచ్చిన నిధులను పరిరక్షించడంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ చిత్తశుద్ధితో అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో సఫలీకృతయ్యారు. ప్రస్తుతం మండల కేంద్రమైన గరిడేపల్లిలో కస్తూర్బా పాఠశాల కళాశాల, మండలంలోని గడ్డిపల్లిలో ఆదర్శ పాఠశాల, ఎస్ సి వసతి గృహాలు ఉన్నాయి. వీటితో పాటు ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు లాంటివి ఏర్పాట్లు చేశారు. గరిడేపల్లి మండలంలోని 5 రైతు నివేదికలు ఉన్నాయి. మండలంలోని నాలుగు మేజర్ గ్రామపంచాయతీలు గరిడేపల్లి, పొనుగోడు, కీతవారిగూడెం, గానుగుబండ గ్రామాలు జిల్లా ఉత్తమ అవార్డులు పొందాయి. హుజూర్‌నగర్ ఉప ఎన్నిక ద్వారా శానంపూడి సైదిరెడ్డి శాసనసభ్యులుగా గెలిచిన అనంతరం గరిడేపల్లి మండలానికి వివిధ శాఖల ద్వారా వచ్చిన నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది .ఎస్ టి ఎస్ బి ఎఫ్ నిధులు రూ.2 కోట్లా 95 లక్షలు ఎస్ డి ఎఫ్ ముఖ్యమంత్రి



నుంచి వచ్చిన ప్రత్యేక నిధులు రూ.3 కోట్లా 85 లక్షలు, ఎస్ డి ఎఫ్ రెండో విడతలో వచ్చిన నిధులు రూ. 6 కోట్లా 50 లక్షలు, డిమ్ఎఫ్ టి ఫేజ్ 1 నుంచి కోటి 10 లక్షలు, డిమ్ఎఫ్ టి ఫేజ్ 2 నుంచి రూ.5 కోట్లా 34 లక్షలు, సిడిపి (ఎమ్మెల్యే ఎస్ ఎస్ ఆం) నుంచి 28 లక్షలు, వీధి దీపాలకు 70 లక్షలు ,2020 సంవత్సరంలో ఎమ్ ఆర్ జి ఎస్ కింద సిసి రోడ్లు నిర్మాణ ం కోసం కోటి 74 లక్షలు ,2022 సంవత్సరం లో ఎన్ ఆర్ జి ఎస్ కింద సిసి రోడ్ల నిర్మాణం కోసం కోటి 37 లక్షలు, ఎమ్‌వో ఎంబి రెండు ఫేజ్‌ల కింద కోటి 58 లక్షలా 82 వేల నిధులు మంజూరయ్యాయి ఈ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులన్నీ దాదాపు పూర్తయినట్లుగా ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

అభివృద్ధి పథంలో మేళ్లచెరువు మండలం

నవతెలంగాణ- మేళ్లచెరువు

గత పాలకుల నిరక్ష్య వైఖరితో మేళ్లచెరువు మండలం అభివృద్ధిలో వెనుకబడిపోయింది. శాసనసభ్యులుగా ఎన్నికైన శానంపూడి సైదిరెడ్డి స్థానిక నాయకుడు కావడంతో ప్రతి మండలంపై అవగాహన ఉంది. కింది స్థాయి ప్రజలతో మమేకం కావడంతో మండలంలోని ప్రజల అవసరమైన సమస్యలను గుర్తించి వాటిని పూర్తి చేయడంలో ముందున్నారు. మండల కేంద్రంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ స్వయంభు రామలింగేశ్వరస్వామి దేవాలయం గతంలో ప్రహారిగోడలకు కనీసం సున్నం కూడా వేయించలేని పరిస్థితుల్లో శాసనసభ్యులుగా ఎన్నికైన సైదిరెడ్డి శివాలయాన్ని మరో యాదాద్రి ఆలయాన్ని తలపించే విధంగా అభివృద్ధి చేశారు. ఎన్నడూ లేని విధంగా మహాశివరాత్రి జాతరకు ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేయించిన ఘనత శానంపూడికి చెందుతుంది. మండల కేంద్రంలో ప్రధాన రహదారి కోటి 30 లక్షల రూపాయలతో సెంట్రల్ లైటింగ్, డివైడర్స్ ఏర్పాటు చేయించారు. మేళ్లచెరువు ప్రధాన రహదారిపై ఎన్ ఎస్ పి కాలువపై ఇరుకుగా ఉన్న వంతెన నిర్మాణం చేపట్టారు. వంతెనను వెడల్పు చేయటంతో మహాశివరాత్రి కి వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్యల నుండి పూర్తిగా విముక్తి కల్పించారు. శానంపూడి గత మూడున్నర సంవత్సరాల నుండి అన్ని గ్రామాలు తిరుగుతూ అంతర్గత రోడ్లపై మంచి పట్టు సాధించారు. గ్రామాల్లో రోడ్డు సమస్య ఉందని స్థానిక నాయకుల కంటే ముందే గుర్తించి ఆ సమస్యను పరిష్కరించడానికి ముందుంటున్నారు . అందులో భాగంగా రామాపురం, కందిబండ బి టి రోడ్డు నిర్మాణం, రేవూరు, దొండపాడును కలిపి రోడ్లు కూడా కోట్ల రూపాయలతో బీటీ రోడ్డుగా నిర్మాణం చేపట్టేందుకు కృషి చేశారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత శానంపూడికే దక్కుతుంది.



అభివృద్ధి చేయడంలో తిరుగులేని శానంపూడి

● మేళ్లచెర్వు సర్పంచ్ పందిరిపల్లి శంకర్ రెడ్డి



గతనాలుగేళ్ల కాలంలో మండల వ్యాప్తంగా కోట్ల రూపాయలు అభివృద్ధి పనులను శానంపూడి చేశారని జిల్లాలో ఎక్కడలేని విధంగా పల్లె ప్రకృతివనం మన మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నది. అదేవిధంగా ఎప్పుడు లేని విధంగా మహాశివరాత్రి జాతరకు ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కి చెందుతుంది. మళ్లీ ఎమ్మెల్యే గెలవడం ఖాయం

ఎమ్మెల్యేగా సైదిరెడ్డి గెలవడం మా అదృష్టం

● బీఆర్ఎస్ మేళ్లచెర్వు మండల అధ్యక్షుడు బసవయ్య



ఎమ్మెల్యేగా శానంపూడి సైదిరెడ్డి గెలవడం మా మండల ప్రజల అదృష్టం. ఆయన ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మండలంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయి. చిన్నచిన్న గ్రామాలకు సైతం బీటీ రోడ్లు వేయించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా గ్రామాలలో, అదేవిధంగా వ్యవసాయ భూములలో నీటి కొరత లేకుండా తీర్చారు. ముందుచూపు నాయకుడు ఉండటం వల్ల ఇలాంటి అభివృద్ధి పనులు జరుగుతాయి. మా మండల ప్రజలందరూ కలిసి ఈసారి కూడా ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం.















సైదన్నకే సై..

నవతెలంగాణ హుజూర్‌నగర్ రూరల్

రాజకీయాలు అంటే సభలు, సమావేశాలు, ఎన్నికలు, సంపాదన, అధికార దర్పం అనే విధంగా ఉండే నేటి పరిస్థితులో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎక్కడో .. మారుమూల ప్రాంతమైన మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలోని సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యను అభ్యసించి, వివిధ దేశాల్లో ఉన్నత వ్యాపారాలలో రాణిస్తూ, ఉన్నతంగా జీవించే రోజుల్లో తను పుట్టిన ప్రాంతముకు ఏదో ఒక విధంగా సేవ చేయాలనే ఉద్దేశంతో తన తండ్రి గుర్రపల్లి మాజీ సర్పంచ్, శానంపూడి అంకిరెడ్డి పేరుతో అంకిరెడ్డి ఫౌండేషన్, సైయూత్ లాంటి స్వచ్ఛంద సంస్థలను ఏర్పాటుచేసి హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టి, రాజకీయ రంగ ప్రవేశం చేశారు. మొట్ట మొదటి సారి 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో స్వల్ప ఓటుతో ఓటమి చెందిన తన నమ్మిన ప్రజల కోసం ఇక్కడే స్థానికంగా నివాసం ఏర్పాటుచేసుకొని ప్రభుత్వ పథకాలు కింది స్థాయి ప్రజలకు అందే విధంగా కృషిచేస్తూ నిత్యం, నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతంలో సైతం పర్యటిస్తూ ఇప్పటి వరకు బీఆర్ఎస్ పార్టీ నుండి నియోజకవర్గంలో ఎక్కడా కూడా సర్పంచ్, ఎంపీటీసీ లాంటి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఎవ్వరూ లేనప్పటికి వెనువెంటనే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 90శాతం పైగా బీఆర్ఎస్ ప్రతినిధులను స్థానిక సంస్థలలో గెలిపించుకున్నారు. అనంతరం 2019లో స్థానిక శాసనసభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎంపీగా గెలుపొందటంతో ఆయన రాజీనామా చేసిన అనంతరం వచ్చిన ఉప ఎన్నికల్లో తన అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకొని అధిక మెజార్టీతో గెలుపొందారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిపై పోటీ పడదాం అనే నినాదంతో పట్టణ



ప్రాంతాలే కాకుండా మారుమూల పల్లెలు సైతం అభివృద్ధి చేస్తూ ప్రజల మన్నలను పొందుతున్న శానంపూడి కే సై అని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.

నియోజకవర్గంలోని హుజూర్‌నగర్ రూరల్ ప్రాంతంలో తాను చేసిన అభివృద్ధిలో మచ్చుకు కొన్ని...

- అనారోగ్యంతో బాధపడుతున్న వివిధ ప్రైవేట్ ఆసుపత్రులో వైద్యం పొందిన పేదవారికి జీఎంఆర్ఎఫ్ పథకం కింద 328 మందికి కోటి 23లక్షల 86,500 రూపాయలు మంజూరు చేయించారు.
- పేద మహిళల పెళ్లిల కోసం కల్యాణలక్ష్మీ పథకం కింద 760 మందికి ఒక్కొక్కరికి లక్ష 116 రూపాయల చొప్పున మంజూరు చేయించారు.
- రైతుబంధు పథకం హుజూర్‌నగర్ రూరల్ ప్రాంతంలో బూరుగడ్డ క్లస్టర్ పరిధిలో 2329 మంది రైతులకు 2కోట్లా2 లక్షల 72 వేల 145 రూపాయలు, శ్రీనివాసాపురం క్లస్టర్ పరిధిలో 2,613 మంది రైతులకు 3కోట్లా 11 లక్షల 29 వేల 544 రూపాయలు, లింగగిరి క్లస్టర్ పరిధిలో 2887 మంది రైతులకు 3 కోట్ల 21 లక్ష 66 వేల 620 రూపాయలు ఇప్పటి వరకు అందజేసినారు.
- రైతు అభివృద్దే ధ్యేయంగా సుమారు 60లక్షల రూపాయలతో శ్రీనివాసాపురం, లింగగిరి, బూరుగడ్డ గ్రామంలో రైతు వేదికల నిర్మాణం చేసి, అవసరం ఉన్న ప్రతి పీఏసీయస్ పరిధిలో రైతులు ధాన్యాన్ని నిల్వ ఉంచుకునేందుకు గాను నాబార్డు నిధులతో గిడ్డంగులు ఏర్పాటుచేశారు.
- హుజూర్‌నగర్ పట్టణంలో 8 కోట్ల 40లక్షలతో మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుచేస్తూ హుజూర్‌నగర్‌రూరల్ పరిధిలోని అన్ని గ్రామాలలో 20 చెరువులు పూడికి తీయించి నీరు నిల్వ ఉండేవిధంగా చేశారు.

వైద్య ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి

గతంలో హుజూర్‌నగర్ రూరల్ పరిధిలో ఒక లింగగిరి పరిధిలో మాత్రమే ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉండేది. ప్రస్తుతం దానికి అనుబంధంగా వేపలసింగారం, బూరుగడ్డ, అమరవరం గ్రామపంచాయతీ పరిధిలోని పల్లె దవాఖానాలు మంజూరు చేయించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రం ఇక్కడ ప్రజలకు ఎంతో ఉపయోగపడతుంది. గతంలో డయాలసిస్ కోసం కిడ్నీ పేషంట్లు సూదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆ ఇబ్బందులు తొలగిపోయాయి. కరోనా కష్టకాలంలో ఎంతోమందికి తాను ఉన్నానంటు ధైర్యం చెప్పి నిత్యం వైద్యులతో సంప్రదిస్తూ కరోనా వచ్చిన వారిలో మనో ధైర్యాన్ని నింపారు.

రోడ్లపై ప్రత్యేక దృష్టి

హుజూర్‌నగర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలు కలుపుతూ అన్ని రకాల నిధుల నుండి 25 కోట్ల రూపాయలతో రహదారులు నిర్మాణం చేయించారు. ఇందులో లింగగిరి టు శ్రీనివాసాపురం బ్రిడ్జి కోటి 50 లక్షలు, అమరవరం టు అంజలిపురం బ్రిడ్జి 9 లక్షలు, శ్రీనివాసాపురం అమరవరం బ్రిడ్జి 6 లక్షల రూపాయలతో చేపట్టి అన్ని గ్రామాల్లోని రహదారుల సమస్యను తొలగించారు. ఇప్పటికే ఉన్న రోడ్లకు రెన్యువల్ చేసి, కొత్త రోడ్లను నిర్మిస్తున్నారు.

మన ఊరు- మన బడి పథకం అమరవరం ప్రభుత్వ పాఠశాలను 58లక్షల రూపాయలు, లింగగిరి ప్రభుత్వ పాఠశాలకు తొమ్మిది లక్షల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి చేశారు. అమరవరం గ్రామంలో 16లక్షల రూపాయలతో వెటర్నరీ ఆస్పత్రిని ప్రారంభం చేసి అక్కడ పశువైద్య సేవలు అందిస్తున్నారు. బూరుగడ్డ గ్రామంలో 30 డబుల్‌బెడ్‌రూం ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు కేటాయించారు. త్వరలో ఇదే గ్రామంలో 185 ప్లాట్లు నిరుపేదలకు అందించనున్నారు. సీతారామాపురంలో ఇప్పటికే పూర్తికావొస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను త్వరల్లో లబ్దిదారులకు పంపిణీ చేయబోతున్నారు. శ్రీనివాసాపురంలో 190 ప్లాట్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనంత అభివృద్ధి చేస్తూ నిరంతరం ప్రజల్లో ఉంటున్న మన శానంపూడి సైదన్నకు సై అంటున్నారు. నియోజకవర్గం అభివృద్ధి సైదన్నతోటే సాధ్యం హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి స్థానిక శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ద్వారా సాధ్యమవుతుందని అని అంటున్నారు. హుజూర్‌నగర్‌రూరల్ ప్రాంతంలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఆయన నెరవేర్చారు. ప్రభుత్వం నుండి నిధులు రాబట్టడంలో వచ్చిన నిధులతో అభివృద్ధి చేయటంలో ముందు ఉన్నారు. భవిష్యత్తు తరాలకు గుర్తుంచుకునేలా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు.

ఆపద కాలంలో ఆదుకుంటున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

- **కొప్పుల సైదిరెడ్డి, జెడ్పీటీసీ**



మండల పరిధిలోని గోపాలపురం గ్రామం మా గ్రామానికి చెందిన పొదిళ్ల కోటి (32) కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ తీవ్ర అనారోగ్యం పాలు కాగా అతని సమస్య మా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా అతనికి మెరుగైన వైద్య చికిత్స కోసం 15 లక్షల రూపాయల ఎల్‌ఓసి, మూడు లక్షల రూపాయల సీఎం రిలీఫ్‌ఫండ్ చేయించారు. గ్రామాల్లో అనేక మంది అనారోగ్య సమస్యలతో వస్తున్న వారికి తానున్నానంటూ భరోసా ఇస్తూ పెద్దన్నలా ఆదుకుంటున్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి పరిష్కరించే మంచి మనిషి సైదిరెడ్డి.

యూత్ ఐకాన్ శానంపూడి సైదిరెడ్డి

- **బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వీరమల్ల సుందరయ్య**



ఎమ్మెల్యే సైదిరెడ్డికి యువత అంటే మక్కువ ఎక్కువ. యువతను అన్ని రంగాలల్లో రాణించేలా నిత్యం ప్రోత్సహిస్తున్నారు. యువతకి కేవలం విద్య, ఉద్యోగం, ఉపాధి మాత్రమే లక్ష్యం కాదని, చురుకైన యువత రాజకీయాలలో ఉంటూ అవినీతి రహిత రాజకీయాలను చైతన్యం చేసేలా ప్రోత్సాహిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో యువతకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ స్థానిక సంస్థలలో ఎంతో మందిని ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దారు.







'కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలి'



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విశ్వవిద్యాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన పెన్డౌన్ నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం 8 వ రోజు మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రాంగణంలో 45 మంది కాంట్రాక్టు అధ్యాపకులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. విద్యా రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను గత 20 సంవత్సరాలుగా రెగ్యులరైజ్ చేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నేటి నుంచి ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిక్షమయ్య, డాక్టర్ సత్తిరెడ్డి, పరమేష్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ పాండురయ్య, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ కిరణ్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అశ్విని, డాక్టర్ స్వప్న ఆంజనేయులు పాల్గొన్నారు.

'సమస్యలపై అధికారులు స్పందించాలి'



నవతెలంగాణ-దేవరకొండ

మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న సమస్యలపై అధికారులు స్పందించాలని ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. నీటి సరఫరా, విద్యుత్ శాఖ, విద్యాశాఖ ,సాగునీటి పారుదల శాఖ, జరిగిన చర్చలో క్షేత్రస్థాయిలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై స్పందించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శర్మ ,ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులకు భయపడేది లేదు



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ ఉద్యోగులు శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, బెదిరింపులకు భయపడేది లేదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. సీఐటీయూ, ఏఐటీయూసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెకు ఎంసీపీఐయూ, బహుజన సమాజ్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీలను బెదిరించడమే కాకుండా కొన్ని ప్రాంతాలలో ఇతర సిబ్బందిచే అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచేందుకు ప్రయత్నిస్తున్నారని, మరికొన్ని ప్రాంతాలలో కేంద్రాల తాళాలు పగలగొట్టుతున్నారని విమర్శించారు. అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అమలు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, బాబునాయక్, రామారావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఎండీ. సయ్యిద్, బీఎస్పీ నాయకులు డాక్టర్ రాజు, ఎంసీపీఐయూ నాయకులు వస్కుల మట్టయ్య, సైదమ్మ, గోపి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బొందు పార్వతి, ప్రమీల, మల్లీశ్వరి, స్వరాజ్యం, వెంకటమ్మా, లక్ష్మీ కృష్ణ కుమారి, కవిత, నిర్మల, అరుణ, రాధబాయ్, విజయ, కల్లాల వజ్రమ్మ, గడ్డం కవిత, రాణి, భవాని, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె నిర్వహిస్తుంటే వివిధ జిల్లాలలో అధికారుల చేష్టలు అవమానకరంగా ఉన్నాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నకిరేకల్‌లో నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్ల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వంటపాక వెంకటేశ్వర్లు, చింతపల్లి బయన్న,



నల్లగొండ కలెక్టరేట్

సుధాకర్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి నాగమణి, ప్రతినిధులు లక్ష్మీ, సుభాషిని, తరాల శోభారాణి, గన్నపురెడ్డి సరిత, సైదమ్మ, గౌరమ్మ, లలిత, మంగమ్మ, అరుణ, బి. వెంకటమ్మ, లక్ష్మమ్మ, అండాలు పాల్గొన్నారు.

హాలియా : అడుక్కుంటే వచ్చేది భిక్ష పోరాడి సాధించుకుంటే వచ్చేది హక్కు అంగన్వాడీల న్యాయమైన హక్కుల కోసం పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. హాలియాలో అంగన్‌వాడీ టీచర్స్, ఆయాల నిరవధిక సమ్మె రెండో రోజుకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమ్మెకు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రమాదేవి, జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాయకులు రవీందర్ నాగేశ్వర్ ప్రసాద్, వీరా సింగ్‌లు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మనెమ్మ, సుగుణ, రజిత, యాదమ్మ, శారద, విజయ వసుంధర, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



హాలియా

మునుగోడు : అంగన్‌వాడీ టీచర్లు ఆయాలు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం పరిష్కరించే బదులు సమ్మె చేస్తున్న వేధింపులు బెదిరింపులు చేయడాని ఆపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం మునుగోడు ఐసీడీఎస్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న రెండో రోజు అంగన్‌వాడీల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, సీపీఐ మండల కార్యదర్శి చాపల శీను, సీఐటీయూ నాయకులు ధనుంజయగౌడ్, ముత్యాలు, ఏఐటీయూసీ నాయకులు దుబ్బ వెంకన్న, బెల్లం శివయ్య, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : రాష్ట్రంలో 70 వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వారందరికీ కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, విజయలక్ష్మీ, అద్దంకి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తిలో...

ఆశ వర్కర్స్‌కు కనీస వేతనం 18 వేలు నిర్ణయించి అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పించాలని ఆశ వర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్షులు టీ. పార్వతమ్మ, గాదరి పూలమ్మ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) యూనియన్ ఆధ్వర్యంలో తిప్పర్తి మండల పిహెచ్సి ముందు ఆశ వర్కర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.



మునుగోడు

ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు నిర్మల, బిక్షవమ్మా, ఎల్లమ్మ , మల్లేశ్వరి, శైలజ,రేణుక, పుష్ప, విజయ, నాగమ్మ, రాజేశ్వరి, నీలమ్మ, సైదమ్మ, వెంకటమ్మ, జ్యోతి, పద్మచంద్రకళ, రుద్రమ్మ, సుజాత, యాదమ్మ, వసంత, సువర్ణ, సునీత, లక్ష్మి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

నరసింహ మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సీపీఐ(ఎం) 11వ వార్డు శాఖ సీనియర్ సభ్యుడు పజ్జురి నరసింహ మృతి కల్లుగీత కార్మికులకు తీరని లోటని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం కతాల్‌గూడలో అనారోగ్యంతో మరణించిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు పజ్జురు నరసింహ మృతదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణం నుండి కతాలగూడెంలో ఉన్న కల్లుగీత కార్మికుల లైసెన్సులు తీసుకురావడం కోసం నర్రా రాఘవరెడ్డి సహకారంతో పనిచేయించాడని గుర్తు చేశారు. పజ్జురు నరసింహ పేద ప్రజల కోసం, రైతుల హక్కుల కోసం నిరంతరం ఎర్రజెండా పక్షాన నిలబడి పోరాటాలలో పాల్గొనేవాడని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున ,పట్టణ కార్యదర్శి ఎండీ.సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, పట్టణ కమిటీ సభ్యులు



దండంపల్లి సరోజ, భూతం అరుణకుమారి కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, గ్రామశాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, పార్టీ సభ్యులు దండంపల్లి యాదయ్య మారయ్య, బొడిగా సూరయ్య, వివిధ పార్టీల నాయకులు పనస యాదయ్య, కంకణాల నాగిరెడ్డి ఎస్‌కే. రఫీ, యాదయ్య, వెంకటేశ్వర్లు, బిమయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

- ఆరోగ్య మహిళా క్లినిక్‌ను ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా అందించే వైద్య సేవలు, పరీక్షలను గురించి ప్రతి మహిళలకు అవగాహన కల్పించి పీహెచ్‌సీ పరిధిలోని మహిళలందరికీ మాస్టర్ హెల్త్ చెకప్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ సూచించారు. మంగళవారం శాలి గౌరారం పీహెచ్‌సీలో నూతనంగా మహిళా ఆరోగ్య క్లినిక్‌ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రతి మహిళ తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం ఆరోగ్య మహిళా క్లినిక్ ద్వారా ఎనిమిది రకాల వైద్య సేవలు, అన్ని ఆరోగ్య పరీక్షలు మహిళలకు మాస్టర్ హెల్త్ చెకప్ ద్వార ఉచితంగా నిర్వహిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఆరోగ్య క్లినిక్‌ల ద్వారా ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తుందని, కొల్కో స్కోపి, మమ్మో గ్రఫీ, ఈసీజీ, అల్ట్రా సౌండ్ స్కానింగ్, రక్త పరీక్ష, మూత్ర పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు ఆరు నియోజక వర్గాల్లో కట్టంగూర్, నల్లగొండ పట్టణం మాన్యం చెల్క, మర్రిగూడ, వేములపల్లి, నిడమనూరు, డిండి పీహెచ్‌సీలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 న మహిళా ఆరోగ్య క్లినిక్ లు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్‌ల ద్వారా మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో శాలి గౌరారం, తిప్పర్తి, ఛండూ ర్,చింత పల్లి,దామరచర్ల ఐదు చోట్ల పీహెచ్‌సీలలో



మహిళా ఆరోగ్య కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, జెడ్పీటీసీ రనీల, ఎంపీటీసీ జోగు సైదమ్మ, తహశీల్దార్ పాల్ సింగ్, ఎంపీడీఓ రేఖల లక్ష్మయ్య, పిహెచ్సి వైద్య అధికారి డాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో కేంద్రం తనిఖీ

నల్లగొండ జిల్లా శాలి గౌరారం మండల కేంద్రంలో సింగిల్ విండో కార్యాలయంను జిల్లా కలెక్టర్ కర్ణన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సింగిల్ విండో ద్వారా ఎరువులు తీసుకు వెళుతున్న రైతులతో జిల్లా కలెక్టర్ యూరియా, ఎరువుల పంపిణీపై మాట్లాడారు. ఎరువులు ఎంత రేటుకు అమ్ముతున్నారు, ఎరువులు సరిపడా పంపిణీ ఉందా తదితర విషయాలు కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎరువుల కొరత లేదని, ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఎంఎస్‌పీకి విక్రయిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎరువులు మోతాదుకు మించి వాడ వద్దని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట పీఏసిఎస్సి ఈఓ నిమ్మల ఆంజనేయులు, జెడ్పీటీసీ రనీల, ఎంపిటిసి జోగు సైదమ్మ, మండల వ్యవసాయ అధికారిణి సౌమ్య శృతి, తహశీల్దార్ పాల్ సింగ్, ఎంపీడీఓ రేఖల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ అధ్యాపకులు ఇస్మాయిల్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి హిందీ లెక్చరర్‌గా రిటైర్డ్ అయిన ఎండి. ఇస్మాయిల్‌కు బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం హిందీ విభాగం నుండి డాక్టరేట్ ప్రకటించారు. హిందీ సాహిత్యంలో ముస్లిం సమాజం అనే అంశంపై హిందీ భాషలో విశ్వవిద్యాలయం హిందీ విభాగం ప్రొఫెసర్ షకీలా ఖానం పర్యవేక్షణలో పరిశోధన చేసి వ్యాసం సమర్పించగా డాక్టరేట్ ప్రకటించారు. త్వరలో జరిగే విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా ప్రదానం చేయనున్నారు. ఇస్మాయిల్‌కు డాక్టరేట్ పట్టా ప్రకటించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

మట్టి మనుషులు నడిపిన పోరాటం తెలంగాణ సాయుధ పోరాటం



నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బాంచన్ నీ కాళ్ళు మొక్కుతా దొర అంటూ పేదలు బతుకులిడ్చిన రోజులలో మట్టి మనుషులు తెలంగాణ సాయుధ పోరాటాన్ని 1946 నుండీ 1951 వరకు నడిపి దేశముకులు నైజాము దౌర్జన్యాలను ఎదిరించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. సీపీఐ(ఎం) పిలుపుమేరకు ఈనెల 10 నుండి 17 వరకు సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుతున్న సందర్భంగా మంగళవారం కనగల్లు మండలం తేలకంటి గూడెం గ్రామంలో బోగరి భాషలయ్య స్వాతంత్ర సమరయోధుని నివాళు లర్పించి బాషలయ్య బార్య ముత్తమ్మకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడారు. ఈ పోరాటం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సామాన్య తెలంగాణ ప్రజలు సాగించిన విముక్తి పోరాటం అని అన్నారు. ప్రజలు చైతన్యం కలిగిన వారై ఉద్యమాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు సుల్తానా, భోగరి బిక్షం, బోగరి ఎల్లయ్య, అప్పల పర్వతాలు, బోగారి లక్ష్మమ్మ, అప్పల వెంకన్న, పోతరాజు చంద్రయ్య,



నార్కట్‌పల్లి

అప్పల నాగయ్య, గాజుల చంద్రకళ, అప్పల కౌశమ్మ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : భారతదేశ చరిత్రలోనే తిరుగులేనిది వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామంలో మంగళవారం నిర్వహించిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని స్మరించుకుంటూ తెలంగాణ వ్యాప్తంగా పది నుంచి 17 వరకు జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా ఈ నెల 15 న తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న తెలంగాణ పోరాట యోధులకు సన్మాన కార్యక్రమం, అమరులైన వారికి స్మరించుకుంటూ వారి స్తూపాల వద్ద జోహార్లు అర్పిస్తూ మండల వ్యాప్తంగా 200 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి నరసింహ, మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి, నన్నేసాబ్, పనసనబోయిన సైదులు, పంగ బిక్షం, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీం డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా చేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ పర్మనెంట్ అయ్యేలోపు కనీస వేతనం రూ.26 వేలు



నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం వేస్తున్న రెండో పీఆర్‌సీ, మధ్యంతర భృతి మున్సిపల్ కార్మికులకు వర్తింపచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 15 లక్షల రూపాయలు ఇస్తూ వారసులకు ఉద్యోగ అవకాశము కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణిస్తే 30 లక్షలు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, శ్రామిక మహిళ కన్వీనర్ పెరిక అంజమ్మ, యూనియన్ కార్యదర్శి పెరిక కృష్ణ, మాచర్ల సైదులు, చింతకాయల సంతోష్, కత్తుల కృష్ణవేణి, కత్తుల సుజాత, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బాబన్ సాహెబ్‌గూడెంలో పోస్ట్ కార్డు ఉద్యమం

నవతెలంగాణ-నకిరేకల్

ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేసిన విధానం గురించి ప్రజలకు వివరిస్తూ తిరగబడుదాం.. తరిమికొడదాం.. అంటూ చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమాన్ని టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి చైద రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్ పట్టణంలోని బాబన్ సాహెబ్ గూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది



సంవత్సరాలనుండి కెసిఆర్ తెలంగాణ ప్రజలకు నమ్మించి మోసం చేసిన విధానం గురించి ప్రజలకు వివరించారు. కేసీఆర్ మోసాలను పోస్ట్ కార్డు పై ముద్రించి ప్రగతి భవన్‌కు పంపనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుచింతల శ్రీనివాస్ యాదవ్, ఎండీ.యూసుఫ్, అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ నకిరేకల్ టౌన్ అధ్యక్షుడు చనగోని రాజశేఖర్ గౌడ్, వంటెపాక నక్షత్, వంటెపాక ప్రసాద్, పందిరి సతీష్, రమేష్, సైదులు, నాగరాజు, అశోక్, శ్రీలత, ప్రియాంక, యాదమ్మ, సంధ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
2
బుధవారం | సెప్టెంబర్ 13. 2023 | www.navatelangana.com

గడ్డిపల్లిలో హస్తకళలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-గడ్డిపల్లి

గడ్డిపల్లి కృషి విజ్ఞానకేంద్రంలో మంగళవారం హస్తకళలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.హస్తకళలపై విద్యార్థులకు అవగాహన కల్పించి వాటిని ఎలా తయారు చేసుకోవాలని చెప్పారు.విద్యార్థులకు ఎంబ్రాయిడరీ, టై అండ్ డై పేపర్ క్రాఫ్ట్, బాతిక్, ఆభరణాలు ఎలా తయారు చేయాలో నేర్పించారు. దుస్తులకు వచ్చే లేబుల్స్‌లో ఉండే చిహ్నాలను ఎలా గుర్తించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్వేత, స్నేహ, సింధుజ, అక్షిత, హరిత, మధుమిత, రజిత, నాడిన్ పుష్ప పాల్గొన్నారు.



రెండో విడత గొర్రెలయూనిట్లు పంపిణీ

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని రామాపురం గ్రామంలో రెండో విడత గొర్రెలయూనిట్లను మంగళవారం 15 మంది లబ్దిదారులకు తహసీల్దార్ సంధ్య, ఎంపీడీఓ ఈదయ్య పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లబ్దిదారులు గొర్రెల క్రమవిక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు శ్రీనివాస్, డాక్టర్ వీరారెడ్డి, సర్పంచ్ మీసాల గంగాలింగయ్య, ఆర్ఐలు సీతయ్య, మంజుల, లబ్దిదారులు పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగుల 12వ రోజు నిరసన దీక్ష

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయం వద్ద 12 రోజుల నుంచి నిరసన దీక్షను చేపట్టడం జరుగుతుందని ఆ సంఘం అధ్యక్షులు రామపంగు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సమగ్ర శిక్ష ఉద్యోగులంతా మోకాళ్లపై నిరసన దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్తులందర్ని విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని కోరారు.అలాగే ఉద్యోగ భద్రత కల్పించి,ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, మహిళలకు ప్రసూతి సెలవులు 180 రోజులు కల్పించాలని అన్నారు. ఇవన్నీ కూడా వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి లక్ష్మీనారాయణ కార్యవర్గ సభ్యులు నందిగామ రామారావు,మధు ,సయ్యద్, రాంబాబు ,లింగయ్య, తేజ, శ్రీదేవి, తేజశ్రీ,వెంకటరమణ శ్రీను, జమాల్ ,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి

కాలుకుగాయడంతో కావడంతో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్‌ను మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ కుమారుడు దోసపాటి విజయ్‌కిశోర్ పరామర్శించారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకే సంక్షేమపథకాలు

- వ్యకాస జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లిసైదులు

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీబంధు, మైనార్టీబంధు, గృహలక్ష్మిడబుల్ బెడ్ రూమ్ వంటి పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే అందిస్తుండడం హేయమైన చర్య అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకు వర్తింపజేసే విధానాన్ని మార్చుకోవాలన్నారు. గ్రామంలో ఉన్న పేద బడుగు,బలహీన వర్గాల ప్రజలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు వస్తే గ్రామంలోని అన్ని పార్టీల పెద్దలందరూ కూర్చొని అర్హులైన నిరుపేదలను గుర్తించి వర్తింపజేసేవారన్నారు.కానీ నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒంటెద్దు పోకడతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.పార్టీలో ఆర్థికంగా స్థిరపడినవారికే సంక్షేమ పథకాలు ఇస్తున్నారని, నిజమైన లబ్దిదారులకు అన్యాయం చేస్తున్నారన్నారు.అర్హులందరికీ సంక్షేమపథకాలు 2023 ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు.

శ్రీ వెంకటేశ్వర భజన బృందానికి రాష్ట్రస్థాయి గుర్తింపు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దూపహాడ్ గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర భజన బృందానికి రాష్ట్రస్థాయి గుర్తింపు పొందింది. రెండేండ్ల నుండి వివిధ గ్రామాలలోని దేవాలయాలలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మికంగా ఎదుగుతున్న కారణంగా ఈ భజన బృందాన్ని రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఎంపిక చేశామని రామదాసు భజన మండలి రాష్ట్ర అధ్యక్షులు మాన్యపు సిద్దేశ్వర్ తెలిపారు.ఎంపికైన ఈ భజన బృందానికి భద్రాచలంలో శ్రీరాముని జన్మ నక్షతం సందర్భంగా భద్రాచలంలో ప్రత్యేక దర్శనం, భద్రాచలం దేవాలయం నుండి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో భజన బృందం సభ్యులు మాందాటి రాజు, గందె లక్ష్మయ్య, కీత సరోజనమ్మ, చెరుకుపల్లి ధనలక్ష్మి, సావిత్రమ్మ, లింగమ్మ, రాజేశ్వరి, శోభ ,పద్మ రంగమ్మ, వినోద ,అనిత, ధనమ్మ, దుర్గమ్మ, విజయ, కాంతమ్మ రాంబాయమ్మ, వెంకటయ్య, నారాయణ, లక్ష్మమ్మ, నాగమ్మ, సరోజనమ్మ, సత్యమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధానంపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులు ఓటు హక్కు విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తమ్మర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు చుండూరు ప్రసాదరావులు అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని తమ్మర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు చుండూరు ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నమూనా ఓటింగ్ విధానం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ ,కన్నం సాహెబ్, లక్ష్మీ కృష్ణవేణి స్వర్ణ లత, థామస్‌రెడ్డి, అనిత,రమీజ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి :మండలంలోని అనంతారం మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మంగళవారం మాదిరి ఎన్నికలు(మాక్ పోల్స్) నిర్వహించారు. మాదిరి ఎన్నికల్లో పోటీ చేసిన విద్యార్థులు తాము గెలుపొందడానికి ప్రచారం చేయడం, విద్యార్థులను తమ ప్రసంగాలతో ఆకట్టుకున్నారు.మాదిరి ఎలక్షన్‌కు రీసోర్స్ పర్సన్ గా సోషల్ టీచర్స్ ఎం.జానయ్య, పి.సంజీవ్‌కుమార్, జి.హేమలత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేముల బాలరాజు,అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు రాష్ట్ర బెస్ట్ సిటిజన్ ఆఫ్ తెలంగాణ అవార్డు

నవతెలంగాణ-నాగారం

రాష్ట్ర బెస్ట్ సిటిజన్ ఆఫ్ తెలంగాణ అవార్డును ఎంపీఓ దారా శ్రీనివాస్ మంగళవారం అందుకున్నారు.అర్పిత సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ 22 వ వార్షికోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారిగా పని చేయుచున్న దారా శ్రీనివాస్‌కు సాహిత్య విభాగంలో చేస్తున్న



సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇండస్ట్రీయల్ డెవలప్మెంట్ చైర్మెన్, మాజీ ఎంపీ డా.సముద్రాల వేణుగోపాలచారి,బీసీ కమిషన్ చైర్మెన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బి.లక్ష్మీకాంతం ఐఏఎస్(రిటైర్డ్) "బెస్ట్ సిటిజన్ ఆఫ్ తెలంగాణ'అవార్డును ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దైవజ్ఞశర్మ, ప్రముఖ నవలా రచయిత్రి డా కేవీ క్రిష్ణ కుమారి ప్రముఖ చిత్రదర్శకులు శివనాగు డా.ఎం.ప్రభాకర్ ఓఎస్‌డీ సెక్రెటేరియట్, అమరావతి,కార్యక్రమం నిర్వాహకురాలు డా.గనగళ్ళ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

17న కాంగ్రెస్ బహిరంగ సభ: ఎంపీ ఉత్తమ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

ఈనెల 17న హైదరాబాద్‌లోని తుక్కుగూడ సమీపంలో జరగనున్న కాంగ్రెస్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారిగా ఈనెల 16, 17వ తేదీలలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు.సమావేశాల ముగింపును పురస్కరించుకొని ఈనెల 17న సాయంత్రం బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. బహిరంగ సభకు నల్లగొండ పార్లమెంట్ పరిధిలో గల పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు.పార్టీ సభ్యత్వాల నమోదులో నల్లగొండ పార్లమెంట్‌ను దేశంలోనే అగ్రభాగాన నిలిపిన విధంగా ఈ బహిరంగ సభకు కూడా ఏ ఒక్కరూ తరలిరావాలని కోరారు.సభకు ఏఐసీసీ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ,రాహుల్‌గాంధీతో పాటు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే, ప్రియాంకగాంధీ హాజరుకానున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు ఈడుపుగంటి సుబ్బారావు,ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, బాచిమంచి గిరిబాబు పాల్గొన్నారు.



రైతులకు పంటనష్ట పరిహారమివ్వాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-అర్వపల్లి

వేసవిలో కురిసిన అకాల వర్షాలు, వడగండ్లవాన మూలంగా వరి పంట పూర్తిగా కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట-జనగాం జాతీయ రహదారిపై పెద్దఎత్తున రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వాన రావడం మూలంగా మండలంలోని అనేక గ్రామాలలో వేలాది ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదన్నారు.వర్షాలు కురిసి ఐదు నెలలు అయినప్పటికీ నేటికీ ప్రభుత్వం, అధికారులు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం రైతాంగానికి ఇవ్వలేదన్నారు.ఈవిషయాన్ని కలెక్టర్‌కు, ఆర్డీఓలకు,తహసీల్దార్లకు విన్నవించినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు.వెంటనే మంత్రి జగదీశ్‌రెడ్డి, కలెక్టర్ జోక్యం చేసుకుని వరిపంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అనంతరం పోలీసులు ఆందోళన చేస్తున్న పార్టీ నాయకులను అరెస్టు చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల



చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మీ మండలకార్యదర్శి వజ్జెశ్రీనివాస్, మండలకమిటీ సభ్యులు వజ్జా వినయ్‌యాదవ్, శిగ వెంకన్న,బాలయ్య, కొమ్మ విజయ్, శిగ శ్రీను, శిగ రవి, కృష్ణయ్య, సుధాకర్, భద్రయ్య పాల్గొన్నారు.

ఆర్టిజెన్స్‌ను జేఎల్‌ఎంలుగా కన్వర్షన్ చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజెన్స్‌ను జేఎల్‌ఎంలుగా కన్వర్షన్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ఎస్ఈ కార్యాలయం ఎదుట యునైటెడ్ ఎలక్ట్రిసిటీ



ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన రిలే నిరాహార దీక్షను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యుత్ సంస్థలలో 20 ఏండ్లుగా పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను జూనియర్ లైన్‌మెన్‌గా కన్వర్షన్ చేయాలని కోరారు.పీస్‌రేటు కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం నెలసరి వేతనాలివ్వాలని డిమాండ్ చేశారు.ట్రాన్స్‌కో సీబీడీ, ఎస్ఎంజీ కార్మికులకు గ్రేడ్-వన్ వేతనమివ్వాలన్నారు.సంస్థలోని ఉద్యోగ కార్మికులకు ఈపీఎఫ్ టు జీపీఎఫ్ అమలు చేయాలని తెలిపారు.పీస్ రేట్ కార్మికులకు కనీసవేతనం జీవో నెంబర్ 11 ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12, 13వ తేదీలలో జిల్లా విద్యుత్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని తెలిపారు.15వ తేదీన ఇందిరాపార్కు దగ్గర జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కోటగిరివెంకటనారాయణ, అధ్యక్షులు చిత్తలూరి నాగేశ్వర్‌రావు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ,ఎం.ముత్యాలు, కార్మికులు కోటగిరిభాస్కర్, షేక్ జానిపాషా,సీహెచ్.సైదిరెడ్డి,గణేశ్, ఎం.గోపయ్య, పుల్లయ్య వెంకటేశ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

నవతెలంగాణ-మునగాల

వీర తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాంరాజుకు, దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు అన్నారు. మంగళవారం అమరవీరుల స్మారకభవనంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వీరతెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టికి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సాగిన పోరాటంలో 4వేల మంది అమరులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.3వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలు నిర్మించారని,ఎర్రజెండా నాయకత్వాన పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచారని గుర్తుచేశారు.మునగాల పరగణా జమిందాదీ వ్యతిరేక పోరాటంలో 36 మంది తమ ప్రాణాలర్పించారని కొనియాడారు.ఈ తెలంగాణ సాయుధ పోరాటనికి అసలైన నిజమైన వారసులు కమ్యూనిస్టులేనన్నారు.అంతకుముందు అమరవీరులు పుచ్చలపల్లి సందరయ్య, వుప్పల రామయ్య విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.పార్టీ నాయకులు బిళ్ళ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా



కమిటీ సభ్యులు దేవరంవెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందాచంద్రయ్య, కార్యదర్శివర్గ సభ్యులు బచ్చలకూరస్వరాజ్యం, వీరబోయినవెంకన్న, విజయ లక్ష్మి, ఎస్‌కె.సైదా, మండల కమిటీ సభ్యులు వెంకటాద్రి,ఉపేందర్,కృష్ణారెడ్డి, గడ్డం వినోద్, సైదులు, నాగరాజు, ఈదయ్య,కిన్నెర వెంకన్న, కోదాటి రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా సమ్మెను అడ్డుకునేందుకు యత్నాలు

- అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



అడుగడుగునా అంగన్వాడీల సమ్మెను అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేసినా మండలంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న అంగన్వాడీలు సమ్మెకు హాజరయ్యారు.సూపర్వైజర్ల సందర్శన నిర్వహించి నిర్భంధాలు విధించినా, బెదిరింపులు చేసినా సమ్మెను ఆపలేదు. అంగన్వాడీల సమ్మె రెండవ రోజులో భాగంగా మంగళవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొలిశెట్టి భాస్కరమ్మ మాట్లాడారు.పనిఒత్తిడితో, అధికారుల వత్తిడితో 15 రకాల రికార్డులను నిర్వహిస్తూ వివిధ ప్రభుత్వ కార్యకలాపాలు సాగిస్తున్నా వారికి కనీస వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం వెట్టి చేయించుకుంటుందన్నారు.పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, అద్దెలు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నామని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, గుంజ వెంకటేశ్వర్లు, కొండమీది రాములు, అంగన్వాడీ టీచర్స్ రణపంగ లలిత, వసంత, లక్ష్మీ, జానిభేగం, జయమ్మ వసంత, మంజుల, వెంకటమ్మ, దేవరాణి తదితరులు పాల్గొన్నారు.

24 గంటలు నిఘా వుండాలి

- కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీరాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి వద్ద కృష్ణానదిపై ఉన్న అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద 24 గంటలు కట్టుదిట్టమైన నిఘావుండాలని కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు.మంగళవారం వంతెనవద్ద చెక్‌పోస్టును వారు పరిశీలించారు.వివిధ శాఖల అధికారులకు పలుసూచనలు చేశారు.అనంతరం మాట్లాడుతూ రానున్న ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఎన్నికల నిర్వహణ సందర్భంగా పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, ఫారెస్ట్, జీఎస్టీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.అక్రమ రవాణా జరగకుండా నిఘా ఉంచాలన్నారు. వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బంది కలిగించొద్దన్నారు.ప్రతి వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో హుజూర్‌నగర్ సీఐ రామ లింగారెడ్డి, ఎస్ఐ బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం అందించాలి: ఎస్పీ

పోలీసుస్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర



న్యాయం అందేలా చూడాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. మఠంపల్లి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజలతో మంచి సంబంధాలు కలిగి, కమ్యూనిటీ పోలీసింగ్, స్నేహపూర్వక పోలీసింగ్ నిర్వహించాలన్నారు.ఆయన వెంట సీఐ రామలింగారెడ్డి ఉన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి

- కలెక్టర్ ఎస్. వెంకట్రావు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలను గుర్తించాలని, అదేవిధంగా పోలింగ్ కేంద్రాలలో ఉన్న వసతులను గురించి తెలుసుకోవాలని కలెక్టర్ వెంకట్రావు అన్నారు.మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ డివిజన్ తహసీల్దార్లు,ఎంపీడీవోలు, స్టేషన్ హౌస్‌ఆఫీసర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.తహసీల్దార్లు, ఎంపీడీఓలు, స్టేషన్ హౌస్‌ఆఫీసర్లతో కలిసి సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలను గుర్తించాలన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా శాంతియుతవాతావరణం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్, ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, డివిజన్‌పరిధిలోని తహసీల్దార్లు,



ఎంపీడీఓలు,స్టేషన్‌హౌస్‌ఆఫీసర్లు పాల్గొన్నారు.

సౌత్‌ఇండియా ఐకాన్ టీచర్‌గా సూర్యాపేటవాసి

నవతెలంగాణ-చివ్వెంల

సౌత్‌ఇండియా ఐకాన్ టీచర్‌గా సూర్యాపేట వాసికి అరుదైన గౌరవం దక్కింది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు లోని నెక్స్ జనరేషన్ ఇంటర్నేషనల్ హైస్కూల్‌లో సౌత్ ఇండియా ఐకాన్ టీచర్ అవార్డు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని నవోదయ మాంటిస్సోరి హైస్కూల్‌లో హిందీ టీచర్‌గా పనిచేస్తున్న దేవేందర్ సౌత్ ఇండియా ఐకాన్ టీచర్ అవార్డు అందుకున్నారు.ఆయనకు అవార్డు రావడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పంచాయతీ కార్యదర్శి, వీఓఏపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని నారాయణగూడెం గ్రామ కార్యదర్శి,సర్పంచ్, వీఓఏలపై చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన నారాయణ ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏపీఎం అజయ్‌కు, మండల పరిషత్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ వల్యాభేగంకు మంగళవారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం ద్వారా గ్రామంలో గ్రామానికి విడుదలైన నిధుల వివరాలు, సంఘబంధం లోన్ల వివరాలను తాను తీసుకున్నానన్నారు. అందులో పేర్కొన్న ఖర్చులకు, గ్రామంలో జరిగిన అభివృద్ధికి సంబంధం లేదన్నారు.సంఘబంధం సభ్యులు కట్టిన లోన్ డబ్బులను బ్యాంకులలో డిపాజిట్ చేయకుండా వీఓఏ తన సొంతానికి వాడుకున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మచ్చనాగయ్య, ఆకారపుసైదులు, నక్కసందీప్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచ్ మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-చిలుకూరు

మాజీ ఉపసర్పంచ్ పుట్టపాక భిక్షం మృతి బాధాకరమని,బీఆర్ఎస్‌కు తీరనిలోటని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నారిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ప్రమాదవశాత్తు పుట్టపాక భిక్షం విద్యుత్ షాక్ గురై మృతి చెందిన సందర్భంగా ఆయన మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కమతం కొండలు,మాజీ సర్పంచ్ గంటా శ్రీనివాస్, కొవ్వూరు వెంకటేశ్వర్లు, వెంపటి మధుసూదన్,పంతులుయాదవ్ పాల్గొన్నారు.

బైక్ నడుపుతూ మైనర్ బాలుడు మృతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బైక్ నడుపుతూ మైనర్ బాలుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం.. మండలపరిధిలోని పొట్ల పహాడ్ గ్రామానికి చెందిన చిట్యాల రఘు(16) బైక్ పై బ్రిడ్జి అన్నారంలోని ఒక దుకాణానికి వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో అన్నారం బ్రిడ్జి గ్రామంలోని జెడ్పీ పాఠశాల వద్ద బైక్ అదుపుతప్పి రోడ్ మీద పడడంతో తలకు బలంగా గాయాలయ్యాయి.వెంటనే చికిత్స నిమిత్తం అంబులెన్సులో సూర్యాపేట ప్రభుత్వాస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మరణించాడు.మృతుని తల్లి చిట్యాల రాణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సాములరాంరెడ్డికి ఘనసన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్‌కు అడిషనల్ జిల్లా కోర్టు మంజూరు విషయంలో కర్తకర్మ క్రియగా వ్యవహరించి అనేక వ్యయ ప్రయాసలకోర్చి అటు ప్రభుత్వ పరంగాను, ఇటు న్యాయశాఖ పరంగాను అడ్డంకులు లేకుండా అడిషనల్ జిల్లా కోర్టు మంజూరుకు కృషి చేసినందుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డిని అభినందించారు.హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు,ప్రజాప్రతినిధులు జిల్లావ్యాప్తంగా ఉన్న వివిధ కోర్టుల బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి మాట్లాడుతూ అడిషనల్ జిల్లా కోర్టు మంజూరు విషయంలో తనకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, న్యాయశాఖ అధికారులకు ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.





ప్రజలకు అందుబాటులో కార్యాలయాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ కార్యాలయాలు తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని శాసనసభ్యులు నసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బంజరాకాలనీలో ప్రభుత్వం నూతనంగా డివిజనల్ పంచాయతీరాజ్ కార్యాలయం , విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ కార్యాలయాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, మున్సిపల్ వైస్ చైర్మెన్ వెంపటి పద్మ మధుసూదన్, పంచాయతీరాజ్ ఈఈ భూషయ్య, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, డీఈలు రమేష్‌బాబు, పాండునాయక్, ఏఈలు రాము, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

రాజకీయ కక్షలో భాగంగానే చంద్రబాబు అరెస్టు

నవతెలంగాణ-కోదాడరూరల్

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిపై అక్రమ కేసులు బనాయించి రిమాండ్‌కు తరలించడం దురదృష్టకరమని పలువురు టీడీపీ నాయకులు అన్నారు.చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మంగళవారం పట్టణంలోని ఖమ్మంక్రాస్‌రోడ్‌లో పట్టణ మాజీ అధ్యక్షులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు.అంతకుముందు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ రాష్ట్ర నాయకులు నంబూరు సూర్యం, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరావు,ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వర్‌రావు, పిడతల శ్రీనివాస రావు,మండలఅధ్యక్షులు పిట్టల శోభన్‌బాబు,వల్లపు నాగేశ్వర్‌రావు, సోమపంగు సహదేవ్, కోదాడ రేవంత్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో కౌలు రైతు మృతి



నవతెలంగాణ -బీబీనగర్

విద్యుద్ఘాంతో కౌలు రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని మాదారం గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్తులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పగిడాల గోపాల్ రెడ్డి(60) రైతు రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న బోరు మోటర్ వేసే క్రమంలో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినాడు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.ఇతను ఐదు ఎకరాల పొలం కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్టు సమాచారం.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

నవతెలంగాణ -బొమ్మలరామారం



మండలంలోని పెద్ద పర్వతాపురం గ్రామంలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం సాయి ధామం లోని ఆశ్రమ విద్యార్థుల కోసం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో సైకిళ్లను మంగళవారం స్వామీ శ్రీ రామానంద ప్రభుజీకి అందజేశారు.ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు పకీర్ కొండల్ రెడ్డి, కార్యదర్శులు హనీఫ్ మెమన్, బుచ్చిరెడ్డి, కొండల్ రెడ్డి ,గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, శ్రీ సాయీ సేవాసమితి ట్రస్ట్ పక్షాన ఫౌండర్ ట్రస్టీ అయినా చంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్



నవతెలంగాణ-చౌటుప్పల్

భూమికోసం, భుక్తికోసం, పీడిత ప్రజల విముక్తి కోసం రజాకార్లకు వ్యతిరేకంగా నాడు జరిగిన పోరాట స్ఫూర్తిని సాయుధ పోరాట వారోత్సవాలను గ్రామగ్రామాన నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండలకమిటీ సమావేశం చీరిక సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 నుండి 17 వరకు అన్ని గ్రామాల్లో నాడు జరిగిన పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రజల మధ్య చీలికలు తేవడానికి విమోచన దినాన్ని ముందుకు తీసుకువచ్చి గందరగోళ పరిస్థితి సృష్టిస్తుందన్నారు. చరిత్రను వక్రీకరించడానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను మండలవ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, నాయకులు రాగీరు కిష్టయ్య, పల్లె మధు, పొట్ట శ్రీను, ఆదిమూలం నందీశ్వర్, కొండె శ్రీశైలం, బోయ యాదయ్య పాల్గొన్నారు.

బంగారు గొలుసు లాక్కెళ్లిన ఐదుగురు హిజ్రాలు

- ఇద్దరు అరెస్టు
- ఒకటిన్నర తులం బంగారు గొలుసు, ఒక కారు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఏసీపీ మొగులయ్య



నవతెలంగాణ-చౌటుప్పల్

ఒక వ్యక్తి మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కెళ్లిన కేసులో ఐదుగురు హిజ్రాలను, అందుకు సహకరించిన మరో ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారి నుండి ఒకటిన్నర తులం బంగారు గొలుసు, ఒక కారు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈస్ట్ గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన మందాల శ్రావణి అలియాస్ సునీల్, దలాయి రజిత అలియాస్ పాండు, నడిపూడి మాళవిక అలియాస్ మధు, కందిపెల్లి స్వర్ణ అలియాస్ భాను, కర్రి పద్మ అలియాస్ మూర్తిలు హిజ్రాలు, అదే ప్రాంతానికి చెందిన మరో ఇద్దరు వ్యక్తులు పాశ్వాన్ సాగర్, సోనబోయిన దినేశ్‌లతో కలిసి జాతర్లలో డ్యాన్స్ ఈవెంట్స్ చేసుకొని జీవనం సాగిస్తున్నారు. చెడు వ్యసనాలకు అలవాటుపడ్డారు. దీంతో వారికి ఈవెంట్స్ ద్వారా వచ్చిన డబ్బులు సరిపోక పోవడంతో దొంగతనాలు చేయడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో రానున్న వినాయక చవితి పండుగ వేడుకలకు హైద్రాబాద్‌లోని పరిసర ప్రాంతాల్లో ఈవెంట్స్ చేసేందుకు పాశ్వాన్ సాగర్ కారులో బయలుదేరారు. చౌటుప్పల్ సమీపంలోకి రాగానే మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన ఊదరి రమేశ్ బైక్‌పై వెళ్తుంగా అడ్డగించారు. మెడలో ఉన్న ఒకటిన్నర తులం బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. దీంతో స్థానిక పోలీసులు మండలపరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టుబడ్డారు. గతంలో వీరు అబ్దుల్లాపూర్‌మెట్, ఘట్కేసర్ ప్రాంతంలో కూడా దొంగతనాలకు పాల్పడ్డారు. పట్టుబడిన వీరిని రిమాండ్‌కు తరలించారు. ఈ విలేకర్ల సమావేశంలో సీఐలు ఎస్.దేవేందర్, మహేశ్, ఎస్ఐలు కె.యాదగిరి, జానయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ శిక్షణా తరగతులు

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్టలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యాదగిరిగుట్ట మండలం గ్రామశాఖ అధ్యక్షులకు, బూత్ ఏజెంట్లకు మంగళవారం ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, ఎంపీపీ చీర శ్రీశైలం, సైదాపురం సర్పంచ్ బీర్ల శంకర్, ఉపసర్పంచ్ దుంబల వెంకటరెడ్డి, ఎమ్.పి.టి.సి రాంరెడ్డి, కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేశ్, టౌన్ అధ్యక్షులు బందారపు బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహా, కలకుంట్ల శేకర్, మిట్ట రాంచందర్, మొలుగు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధాలతోఉద్యమాలను ఆపలేరు

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి హెచ్చరించారు.మంగళవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో రాచకొండ కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమాల ద్వారా అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వ అప్రజాస్వామికంగా పని చేస్తున్నదని విమర్శించారు. అంగన్వాడీల సమ్మల పై నిర్బందాలను ప్రయోగించడం సరికాదన్నారు.సమస్యల పరిష్కారం కోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్తో అనేక దఫాలుగా చర్చలు జరిపి విఫలమైన అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల11 నుండి సమ్మె చేస్తున్నారన్నారు. .వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాకమిటీసభ్యులు కొంగరి మరయ్య, కడ్తాల శంకరయ్య, నెల్లికంటే జంగయ్య లింగసామి, పనికర్ల యదయ్య తదితరులున్నారు.



మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా నియమించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ లో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ జగన్నాథరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ జీవితాలు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. పేద కుటుంబాలను ఆదుకునేందుకు ఔట్‌సోర్సింగ్ రద్దుచేసి అందరిని పర్మినెంట్ ఉద్యోగులుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు బోదుల నర్సింహా, బొంగు రవి, సరిపెల్లి బుచ్చిరాములు, హమీద్‌పాషా, కార్మికులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాల్లో అనుమతులు తప్పనిసరి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం , మండలంలోని గ్రామాలలో, గణేశ్ ఉత్సవాల పురస్కరించుకొని, కమిటీ సభ్యులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ,ఆలేరు ఎస్ఐ, వెంకట శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పట్టణం, మండలంలో ఉధృతంగా పోలీసు పెట్రోలింగ్ జరుగుతుందన్నారు. దొంగతనాల నివారణకు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు వివిధ రూపాలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. గణేశ్ ఉత్సవాల సందర్భంగా ప్రజలు శాంతియుతంగా పండగ నిర్వహించుకోవాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ వినియోగంపై , పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో పుకార్లు వైరల్ చేయవద్దని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ కోసం బాణాసంచా ఉపయోగించకపోవడం మంచిదన్నారు.గణేశ్ ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ , సత్ ప్రవర్తన కొరకు బైండోవర్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ- బీబీనగర్

అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వితనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిల్వేరు రమాకుమారిలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బీబీనగర్ మండల కేంద్రంలో జరుగుతున్న రెండో రోజు అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ గతేడాది ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కు గ్రాట్యుటీ అమలు చేయాలని ,పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని బేఖారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.అంగన్వాడి లకు



భువనగిరిరూరల్ :

పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని టీచర్స్ కి పది లక్షలు ,ఆయాలకు ఐదు లక్షలు ఇవ్వాలని ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సమ్మె కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరు రమా కుమారి,సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాసు ,అంగన్వాడి యూనియన్ నాయకురాలు సాయేదా, రాధిక, టీ ,ధనమ్మ, శారద, సరస్వతి, లక్ష్మి, రేణుక, నాగలక్ష్మి, బాలమని, సుజాత, సంతోష, జ్యోతి, పద్మ, తదితరులు పాల్గొన్నారు,

భువనగిరిరూరల్ : సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ భువనగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం రెండో రోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు అధికారులు ప్రభుత్వం సహకరించాలని, భయభ్రాంతులకు గురి చేయొద్దని



బీబీనగర్

ఇతర రంగాల ఉద్యోగులతో విధులు నిర్వహించాడానికి ప్రయత్నం చేయవద్దని అన్నారు. పెరుగుతున్నదల అనుకూలంగా కనీస వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సత్యలక్ష్మి, రుక్మిణి, సరోజ, భువనేశ్వరి, అనిత, జయమ్మ, అంజమ్మ, లక్ష్మీలు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : అంగన్వాడీ టీచర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెల వేతనం 26 వేల రూపాయలు ఇస్తూ, ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ సీనియర్ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్ అన్నారు. ఆలేరు పట్టణంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు, రెండవ రోజు అంగన్వాడి టీచర్లు ఆయాలు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల కోసం కార్మికుల సమ్మెలు చేస్తుంటే, అంగన్వాడీ కేంద్రాలలో ప్రజలకు సంబంధించిన సొమ్మును తాళాలు పగలగొట్టి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని అధికారులతో ప్రభుత్వం చేస్తూ చేస్తున్నారన్నారు. సీఐటీయూ మండల కన్వీనర్, మొరిగాడు. రమేష్. ఇక్కిరి .శ్రీనివాస్, గానగాని , మల్లేష్, శంకరయ్య, బొమ్మ కంటి. లక్ష్మీనారాయణ దీక్షలకు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, రామ, అనితపాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట మండలంలోని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్‌హెల్పెర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు మంగళవారం కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, ఎమ్.పి.పి చీర శ్రీశైలం, సైదాపురం సర్పంచ్ బీర్ల శంకర్, ఉపసర్పంచ్ దుంబల వెంకటరెడ్డి, ఎమ్.పి.టి.సి రాంరెడ్డి, కౌన్సిలర్ గుండ్లపల్లి భరత్ గౌడ్, ముక్కేర్ల మల్లేశ్, టౌన్ అధ్యక్షులు బందారపు బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహా, కలకుంట్ల శేకర్, మిట్ట రాంచందర్, మొలుగు నర్సింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులకే దక్కుతుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లేం కృష్ణ తెలిపారు.తెలంగాణ సాయుధ పోరాట 75వ వార్షికోత్సవాల సందర్భంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు గోదా యాదగిరి స్మారక స్తూపం వద్ద,మండలంలోని సైదాపురంలో రాపోలు కొండల్రెడ్డి ,కేసారం ముత్యంరెడ్డి, దుంబాల రాంరెడ్డి నంద నరసయ్య గార్ల స్థూపాల వద్ద నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి శ్రీధర్ మండల కార్యదర్శి జిల్లా జానకి రాములు,సహయ కార్యదర్శులు పెరబోయిన మహేందర్ కల్లేపల్లి మహేందర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య ,నాయకులు మునకుంట్ల నరసమ్మ ,గోపగాని రాజు ,రాయగిరి బాలకృష్ణ ,చందు నాయక్ ,బొమ్మిడి నరసింహ ,ఎర్రం శీను తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలకు 75వ సంవత్సరాల సందర్భంగా రఘునాథపురం గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చిగుల లింగం జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరు రాజయ్య, దస్తగిరి, చిన్న శీను, మూలపోచయ, రాజేషు తదితరులు పాల్గొన్నారు .

ఎమ్మెల్యేపై ఎవరెన్ని కుట్రలు చేసినా ధర్మమే గెలిచింది

నవతెలంగాణ-మోత్కూర్

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పై అవాకులు, చవాకులు మాట్లాడే నాయకులకు కోర్టు తీర్పు తో కనువిప్పు కలగాలని ఓయూ జేఏసీ నాయకులు మర్రి అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ గెలుపుపై తప్పుడు ప్రచారం చేస్తూ నిరాధార ఆరోపణలు చేశారన్నారు. ఏ విధమైన ఆధారాలు లేకున్నా ఎమ్మెల్యే గెలుపు పై కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో ఇంతకాలం అసత్య ప్రచారం చేశారని, కోర్టుకు మాత్రం ఆధారాలు చూపలేక బొక్కబోర్ల పడ్డారని విమర్శించారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ చేస్తున్న అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతోనే ప్రజలు ఎమ్మెల్యే వెంట అండగా నిలుస్తున్నారని, ప్రజాబలం ఉన్న నాయకున్ని ఎవరూ ఓడించలేరన్నారు. ప్రతిపక్షాలు ప్రజాస్వామ్యంలో విశ్వసనీయమైన నిర్మాణాత్మక పాత్ర పోషించాలని కోరారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష నాయకులకు ప్రజాకోర్టులో ఓటమి ఖాయమన్నారు.

ప్రశాంత్ హఠాన్మరణం డీవైఎఫ్ఐకి తీరనిలోటు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గోలనుకొండ గ్రామానికి చెందిన డీవైఎఫ్ఐ గ్రామశాఖ అధ్యక్షుడు మారుపల్లి ప్రశాంత్ హఠాన్మరణం(గుండెపోటు) డీవైఎఫ్ఐ యువజన సంఘానికి తీరనిలోటని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుగ్గ నవీన్ అన్నారు. ఆలేరు మండల, గోలనుకొండ గ్రామశాఖలు పూలమాలతో నివాళ్ళు అర్పించారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుగ్గ నవీన్ మాట్లాడుతూ ప్రశాంత్ డివైఎఫ్ఐ లో చేరిన నాటి నుండి సంఘం నిబంధనలు అనుసరించి, సమాజంలో జరుగుతున్న పరిస్థితులు వివరిస్తూ యువకులను చైతన్యం చేయడంలో ముందు ఉండేవాడని, గ్రామంలో జరిగిన భూపోరాటానికి ఆకర్షితుడై ప్లాట్ల సాధన కమీటీ లో కీలకంగా వ్యవహరించాడని గుర్తుచేస్తూ, గ్రామంలోని స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉండేవాడని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రశాంత్ కి నివాళ్ళు అర్పించిన వారిలో జర్నలిస్ట్ సిరిగిరి స్వామి, ప్లాట్ల సాధన కమిటీ కన్వీనర్ తీగల వెంకటేష్, సీపీఎం మండల కమిటీ సభ్యులు సంగి రాజు, మద్దెబోయిన ఉప్పలయ్య డివైఎఫ్ఐ మండల నాయకులు బోడ హన్మంత్, కంతి రాజ్ కుమార్, నూదగని నవీన్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కందుల నాగరాజు, మారుపల్లి ప్రవీణ్, భువనగిరి అయోధ్య, చిట్యాల సుధాకర్, పడతం నర్సయ్య, బైరపాక రవి, కంతి విక్రమ్, భాను తదితరులు పాల్గొన్నారు.

మాసాయిపేటలో హోంగార్డు సంతోష్ మృతి

- డిపార్ట్‌మెంట్ తరపున ఆర్థిక సాయం చేసి నివాళులర్పించిన ఏఆర్, స్పెషల్ పార్టీ, హోంగార్డులు

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

పోలీస్ హోంగార్డు బుడిగె సంతోష్ గౌడ్(38) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందిన ఘటన మంగళవారం, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మాసాయిపేటకు చెందిన బుడిగె సంతోష్ గౌడ్(38) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇంటి దగ్గరే ఉండి చికిత్స పొందుతున్న క్రమంలో, వారం క్రితం అతని అమ్మ చనిపోయింది. దీంతో అతని ఆరోగ్యం మరింత క్షీణించడంతో మంగళవారం ఉదయం మృతి చెందాడు. వారం వ్యవధిలో తల్లీకొడుకు చనిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి. అశ్రునయనాల మధ్య మధ్యాహ్నం హోంగార్డు సంతోష్ అంత్యక్రియలు జరిగాయి.



డిపార్ట్‌మెంట్, హోంగార్డులు, మిత్రులు ఆర్థిక సాయం

హోంగార్డు బుడిగె సంతోష్ గౌడ్ చనిపోవడంతో అంత్యక్రియలు నిర్వహించ డానికి సైతం కుటుంబ సభ్యులకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో డిపార్ట్‌మెంట్, తోటి హోంగార్డులు, క్లాస్ మేట్స్ ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేసి అంత్యక్రియలు నిర్వహించారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ తరపున అంత్యక్రియల నిర్వహణ కోసం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఏఆర్ ఆర్ఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, అశోక్ కుమార్ కలిసి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా ఏఆర్ పోలీసులు రూ.28,200, ఏఆర్ బాంబ్ స్క్వాడ్ రూ.11,100, ఎస్పీఎఫ్ హెూంగార్డులు కలిసి రూ.50 వేలు ఆర్థిక సాయం చేశారు. అలాగే సంతోష్ క్లాస్ మేట్స్ కలిసి రూ.15 వేలు సాయం చేశారు. మొత్తం రూ.1,04,300 ఆర్థిక సాయం చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 5, 8 ,9 వార్డులలో ఆలేరు మున్సిపల్ ఛైర్మన్ వస్పరి శంకరయ్య పంపిణీ చేశారు. చెక్కులు పొందిన వారిలో కే.అపర్ణ రూ.49 వేలు, పాశికంటి. శ్రీనివాస్ రూ.60 వేలు, వల్లాల. ఆనంద్ రూ. 37,500, బీర్రు.లక్ష్మయ్య రూ.25.500 రూపాయల చొప్పున మొత్తం రూ.1 లక్షా72 వేల 500 విలువైన చెక్కులని చెక్కులని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు, పుట్ట.మల్లేష్, ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్, మోరిగాడి.మాధవి వెంకటేష్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ అడేపు బాలస్వామి, 9వ వార్డు కౌన్సిలర్ మోర్తల. సునీత రమణ రెడ్డి, కౌన్సిలర్ రాయపురం నరసింహులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ రీజియన్
బుధవారం | సెప్టెంబర్ 13,2023 | www.navatelangana.com

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

నవతెలంగాణ-పెద్దవూర



సీఎం సహాయ నిధి పేదలకు వరమని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తగూడెం (బట్టుగూడెం) గ్రామ పంచాయతీ, చెందిన విజయలక్ష్మికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా 48 వేల రూపాపాయల చెక్కును లబ్దిదారురాలికి అందజేసి మాట్లాడారు. ఆపదలో ఉన్న వారికి రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్‌ఎస్ నాయకులు మల్గిరెడ్డి లింగారెడ్డి, ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం, అనుముల మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ రావుల చిన బిక్షం తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు రేషన్ కార్డులివ్వాలి

- పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి



నల్లగొండ కలెక్టరేట్:అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులివ్వాలని ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని పటేల్ నగర్ ప్రాంతంలో పర్యటించి రేషన్ కార్డుల సర్వే నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక గత తొమ్మిది సంవత్సరాల నుండి రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రతి వార్డుకు వెళ్లి సర్వే చేస్తున్నట్టు తెలిపారు. ఈ సర్వేలో భాగంగా ముఖ్యంగా రేషన్ కార్డు లేని వాళ్ళు 90 శాతం మంది ఉన్నారని నేడు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిత, కవిత, కల్పన రాధిక, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



సంపద వనాలను వెంటనే పూర్తి చేయాలి

- కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-మునగాల

సంపద వనాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేవిధం గా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రా వు ఆదేశించారు.మంగళవారం మండలంలోని సంపద వనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 256 ఎకరాలలో 115 బ్లాక్‌లలో సంపద వనాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.మునగాల మండలంలో 34 ఎకరాలలో సంపద వనాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.మండలంలో ఏర్పా టు చేసిన సంపదవనాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు,పలువురు అధికారులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- తెలంగాణ సీడబ్ల్యూసీ చైర్మెన్ రావుల శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో శాశ్వత నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించి నాణ్యతలో రాజీ పడకుండా త్వరితగతన పనులు పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యా, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మెన్ రావుల శ్రీధర్‌రెడ్డి ఆదేశించారు. ఎంజీ యూనివర్సిటీలో జరుగుతున్న నిర్మాణాల పనులను, ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ తుమ్మ కృష్ణారావు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత రెండేళ్ల నుండి జరుగుతున్న నిర్మాణ పనుల స్థితి గతుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారుల స్వీయ పర్యవేక్షణ అత్యంత అవసరమని, అలసత్వాన్ని సహించవమని అధికారులకు సూచించారు. అనంతరం అధికారులతో క్షేత్ర పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ ఆచార్య అల్వాల రవి, ఇంజనీరింగ్ అధికారులు విరూపాక్ష, రవీంద్రారెడ్డి, ఎంజీయూ ఇంజనీర్ శైలజ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మాధవి పాల్గొన్నారు.

వికలాంగులకు విద్య, ఉపాధి కల్పన కోసం ప్రత్యేక పాలసీ ప్రకటించాలి

- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య

నతెలంగాణ -చౌటుప్పల్



వికలాంగులకు విద్య, ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసీ ప్రకటించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య డిమాండ్‌చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని గట్టు శ్రీరాములు గార్డెన్స్ లో ఆ సంఘం ఆధ్వర్యంలో వికలాంగుల చట్టాలు, సంక్షేమ పథకాలు అనే అంశంపై డివిజన్‌స్థాయి సదస్సు సుర్వంగ ప్రకాశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు అడివయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో వికలాం గులు 12.2శాతం ఉన్నారని, వీరి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వికలాంగులకు విద్య, ఉపాధి అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వికలాంగుల్లో ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికితీయడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. జనాభాకనుగుణంగా విద్యాసంస్థలు ఏర్పాటుచేయాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి, ఉపాధి లేక నిరుద్యోగులుగా ఉంటున్నారని పేర్కొన్నారు. తెలంగా ణలో ఆటిజం సమస్య కలిగిన పిల్లలు ఐదు లక్షల మంది ఉన్నారని తెలిపారు. వీరందరికి ప్రభుత్వం ఉచితంగా థెరపీ అందించేందుకు థెరపీ కేంద్రాలు ఏర్పాటుచేయాలన్నారు. ఆటిజం కలిగిన వారిలో 40 శాతం మంది మాట్లాడలేక పోతున్నారని తెలిపారు. పుట్టిన ప్రతి శిశువుకు వినికిడి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్‌చేశారు. మానసిక వికలాంగుల సంరక్షణ కోసం ప్రవేశపెట్టిన మెంటల్ హెల్త్ కేర్‌ను పటిష్టంగా అమలుచేయాలని డిమాండ్‌చేశారు. సంక్షేమ పథకాల్లో 25శాతం వర్తింపచేయాలన్నారు. 40శాతం వైకల్యం కలిగిన వికలాంగులకు యూనిక్ డిసేబుల్ గుర్తింపు కార్డు మంజూరుచేయాలన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుర్వంగ ప్రకాశ్, వనం ఉపేందర్ మాట్లాడుతూ ఆహార భద్రత చట్టం ప్రకారం వికలాంగులకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందించాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.స్వామి, రాష్ట్రకమిటీ సభ్యులు లలిత, జిల్లా నాయకులు భూపాల్‌రెడ్డి, శివయ్య, వెంకటేశ్, పార్వతి సంజీవ, శంకర్, కిష్టయ్య, శ్యామ్‌సుందర్, యాదగిరి, భారతి, మధు, సావిత్రి, బిక్షపతి, నర్సింహా, లింగస్వామి, మంగయ్య, శ్రీనివాస్, వివిధ మండలాల వికలాంగులు పాల్గొన్నారు.

నాసిరకంగా బ్రిడ్జి నిర్మాణం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను



నిడమానూరు:మండలంలోని తుమ్మడం గ్రామపంచాయతీలోని బంధంపై నిర్మిస్తున్న బ్రిడ్జి నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, నాసిరకంగా నత్త నడకన బ్రిడ్జి నిర్మాణం కొనసాగుతుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ఆరోపించారు. మంగళవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బృందంగా కలిసి బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకగా కొనసాగుతున్నాయని, నాణ్యమైన మెటీరియల్ వాడకుండా, నీళ్లు తొడకుండా నాసిరకంగా పనులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా కాలయాపన చేస్తూ పనులు ఏండ్ల కొలది చేయడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఈ బ్రిడ్జి పనుల కాలయాపనల వల్ల ప్రమాదం జరిగి ముగ్గురు మరణించారని, డైవర్షన్ రోడ్డు సరిగా లేనందున అనేకమంది ప్రమాదాల గురై గాయాలపాలైనరని తెలిపారు. నాణ్యమైన ఇసుక కంకర స్టీలు వాడకుండా సాధారణ మురికి కాలువల మాదిరి నాసిరికంగా పనులు చేస్తున్నా ఆర్ అండ్ బీ అధికారులు చూసి చూడనట్టు వ్యవరిస్తున్నారని ఆరోపించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే కాంట్రాక్ట్‌ను రద్దుచేసి త్వరితగతిన నాణ్యత ప్రమాణాలు పాటించి పూర్తిచేసే విధంగా మరో కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, వింజమూరు శివ, మెరుగు రాములు, ఖమ్మం పాటి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

గుట్టుగా గడువు ముగిసిన మందులు షిఫ్టు

- 'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-పెన్‌పహాడ్



'ప్రభుత్వ మందులు..పక్కకేశారు'అనే శీర్షికతో మంగళవారం నవతెలంగాణ పత్రికలో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు.ఈ సందర్భంగా మందుల, రికార్డులను, గుట్టుగా మండలకేంద్రంలోని ప్రాథమికఆరోగ్య కేంద్రానికి షిఫ్ట్ చేశారు.మరికొన్ని మందులను, రికార్డులను అగ్నికి ఆహుతి చేశారు. మరికొన్ని గడువు ముగిసిన మందులను గుట్టుగా పారేశారు.గ్లూకోజ్ బాటిళ్లలోని ద్రవాన్ని పారబోసి ఖాళీ డబ్బాలను పక్కకు పడేశారు.ఇదేంటని సూపర్‌వైజర్ అనంతలక్ష్మీని వివరణ కోరగా మండల వైద్యాధికారి స్రవంతి ఆదేశాల మేరకే మందులను తరలిస్తున్నామన్నారు.కాగా రోగులకు పంపిణీ చేయకుండా ఈ విధంగా మందులు వృథా చేయడం పట్ల మండల ప్రజలు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు, రోగులకు అందజేయాల్సిన మందులు ఈ విధంగా వృథా చేసిన సంబంధిత అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విచారణ చేపడ్తాం

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ- హర్షవర్ధన్

మందులను పడేయడంపై విచారణ నిర్వహిస్తాం.బాధ్యులైన అధికారులపై తగు చర్యలు తీసుకుంటాం.

రైతులకు కొత్తగా పంట రుణాలివ్వాలి



నవతెలంగాణ-మునగాల

ప్రోహిబిడేట్ తొలగించి రుణమాఫీ పొం దిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు ఇ వ్వాలని కోరుతూ మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ ఆంజనేయులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ అయిన రైతులు కొత్త రుణాలు తీసుకునేందుకు ప్రోహిబిడేట్ అని చూపిస్తున్న కారణంగా రైతులు కొత్త రుణాలు తీసుకోనే అవకాశం లేకుండా పోతున్నారని చెప్పారు.వెంటనే ప్రోహిబిడేట్‌ను తొలగించి రుణాలివ్వాలని సూచించారు. పంట రుణాల కోసం రైతులు తిప్పలు పడుతున్నారని గుర్తు చేశారు. యూనియా ను రైతులకు అం దుబాటులో ఉండే విధంగా చర్యలు తీ సుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు చందా చంద్రయ్య దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, షేక్ సైదా, మల్లారెడ్డి, ఆరె రామకృష్ణారెడ్డి, బోళ్ళ కృష్ణారెడ్డి, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి నాయకులు గడ్డం వినోద్, కేవీపీఎస్ జిల్లా నాయకులు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఎంవి.రమణ, వెంకటేశ్వర్లు
- మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- ఆలేరు టౌన్



కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాఊ అధ్యక్ష, కార్యదర్శులు ఎంవి.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న ఇందిరా పార్క్ వద్ద జరగనున్న మహాధర్నా పోస్టర్‌ను మంగళవారం స్థానిక అతిథిగృహంలో జిల్లా అధ్యక్షుడు బోలగాని జయరాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రంలో 5లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. తాళ్ళు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోవడం, కాళ్ళు చేతులు విరగడం, నడుం, పడిపోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారు. కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయాలన్నారు. 2023 సెప్టెంబర్ 22 న (శుక్రవారం) హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్, వేముల మహేందర్, బిక్షం, మండల అధ్యక్షులు కార్యదర్శులు పూజారి కుమారస్వామి మిట్ట శంకరయ్య, మురిగాడు చంద్రశేఖర్, కోల వెంకటేష్, బిక్షపతి, కోల కృష్ణ, మొరిగాడి. రమేష్, తులసయ్య, సత్యరాజయ్య, నెమలి. రాజయ్య, కిష్టయ్య, పరశురాములు, మహేష్, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ ,సిద్దులు, మల్లేశం, అనంతగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ నాయకులకు కాంగ్రెస్‌లో భవిష్యత్తు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎన్ఎస్‌యూఐ నాయకులకు కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని, పార్టీ నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా అవకాశం వస్తుందని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఎన్ఎస్‌యూఐ నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షునిగా మనిమద్దే సాయిరాం, నల్లగొండ పట్టణ అధ్యక్షునిగా బైరు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పులుసు నాగార్జున గౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ధనియాకుల లక్ష్మమ్మ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ ధనియాకుల లక్ష్మమ్మ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు కోరారు.మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్మమ్మ సర్పంచ్‌గా పనిచేస్తున్న క్రమంలో బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారన్నారు.నాయకురాలుగా మహిళా సమస్యలపై దళితుల సమస్యలపై నిరంతరం పోరాడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్ర అనిల్, వనంరాజు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బానోతు వినోద్, ప్రజా గాయకుడు పాటల గోపి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటాన్ని తప్పుదోవ పట్టించే ..

బీజేపీ మతోన్మాద ప్రచారాన్ని తిప్పి కొట్టండి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపు

నవ తెలంగాణ -వలిగొండ



నాడు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దొరల పీడనకు వ్యతిరేకంగా దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లింల గొడవగా సష్టించే బీజేపీ మతోన్మాద ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో ఆ పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో నైజాం రజాకార్ల దొరల దోపిడీదారుల విధానాలకు వ్యతిరేకంగా జరిగిన మహెూత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి మత ఉన్మాద ఆలోచనతో హిందూ ముస్లింల గొడవగా సష్టించి లబ్ధి పొందాలని చూస్తుందని బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 10 నుండి 17 వరకు జరుగు సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో సాగిన మహోత్తర సాయుధ పోరాటానికి బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని నాడు దొరల పీడన దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మహోత్తర పోరాటం కొనసాగిందని, ఆ పోరాటంలో కులం, మతం ప్రాంతం సంబంధం లేకుండా పెద్ద ఎత్తున ప్రజలు పోరాడి నైజాం రజాకార్ల దొరల దోపిడీదారుల నుండి విముక్తి పొందారని అలాంటి పోరాటాన్ని వక్రీకరించి మతోన్మాద విధానాలకు అనుకూలంగా మలుచుకునే కుట్రలను చేస్తుందని విమర్శించారు. నేడు దేశంలో మతోన్మాద విధానాలను అనుసరిస్తున్న బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్యకర్తలు, నాయకులు మరింత ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు కలుకూరి రామచందర్ కూర శ్రీనివాస్ మెరుగు పాల్గొనగా జెండావిష్కరణ సీనియర్ నాయకులు దండం నర్సిరెడ్డి ఆవిష్కరించారు ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి వ్యవహరించారు. ఆ పార్టీ ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, బుగ్గ చంద్రమౌళి ,కవిడే సురేష్, కర్ణ కంటి యాదయ్య ,గాజుల ఆంజనేయులు, దుబ్బ లింగం, భీమనబోయిన జంగయ్య ,సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి ,వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు వెలమకన్నె బాలరాజు మెట్టు రవీందర్ రెడ్డి ,ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, బొడ్డుపల్లి బిక్షపతి, మండల నాయకులు దొడ్డి బిక్షపతి, సిర్పంగి శ్రీరాములు ,వేముల నాగరాజు రాధారపు మల్లేశం దేశపాక రవి, తదితరులు పాల్గొన్నారు.

ఇప్పట్లో ఎన్నికలు.. లేనట్టేనా..?



- కేటీఆర్ మాటల్లో నిజమెంత... • క్యాడర్లో నిరత్సాహం.. • డీలా పడిన ప్రధాన పార్టీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణలో ఎన్నికలపై మంగళవారం మంత్రి కేటీఆర్ చేసిన కీలక వ్యాఖ్యలు సంచలనం రేకెత్తించాయి. అక్టోబర్ 10 లోపు నోటిఫికేషన్ వస్తే నవంబర్, డిసెంబర్లో ఎన్నికలు జరుగుతాయని, అలా రాకపోతే వచ్చే ఏడాది ఏప్రిల్, మే నెలలో సాదరణ ఎన్నికలతో పాటు జరుగుతాయని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలంటే మోడీ భయపడుతున్నాడని అందుకే జమిలి ఎన్నికలు తెరపైకి తెచ్చారని, జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో దీనిపై క్లారిటీ వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ క్యాడర్ శ్రేణులు ఎన్నికల మూడ్ నుంచి బయటికి రావాలని పిలుపు ఇవ్వడంతో తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు జరిగే అవకాశం కనిపించడం లేదని విషయం స్పష్టం అవుతుంది. కేటీఆర్ వ్యాఖ్యలపై ఉమ్మడి జిల్లాలో ఎన్నికలపై జోరుగా చర్చ జరుగుతుంది.



క్యాడర్లో నిరుత్సాహం..డీలా పడ్డ పార్టీలు

ఎన్నికలపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలతో అధికార బీఆర్ఎస్ పార్టీ క్యాడర్లో నిరుత్సాహం నెలకొంది. ప్రస్తుతం జరగబోయే ఐదు రాష్ట్రాలలో ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తే ఇబ్బందులు వస్తాయని దృష్టిలో ఉంచుకొని జమిలి ఎన్నికలు అనే విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. సాధారణ ఎన్నికల తో పాటు తెలంగాణలో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదని చెప్పడంతో క్యాడరు పార్టీ శ్రేణులు నిరుత్సాహంలో పడ్డారు. డిసెంబర్ లో ఎన్నికలు జరుగుతాయని కేసీఆర్ మూడు నెలలకి ముందే పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. అభ్యర్థులు ఇప్పటికే తమతమ నియోజకవర్గాలలో ప్రచారం ప్రారంభించారు. అన్ని వర్గాల ప్రజల ఆశీస్సుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేటీఆర్ వ్యాఖ్యలు చేయడంతో నేతల్లో నిరుత్సాహం వచ్చింది. తమ ప్రచారాలను కొద్ది రోజులపాటు వాయిదా వేసుకుని పార్లమెంట్ సమావేశాలు తర్వాత అప్పుడున్న పరిస్థితులు బట్టి ప్రచారం చేసుకోవాలని నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. కేటీఆర్ వ్యాఖ్యల కారణంగా ప్రధాన పార్టీల నేతలు కూడా డీలా పడినట్టు సమాచారం.

టెట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఈనెల 15 న నిర్వహించబడే టెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 15 న టెట్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష జరుగుతున్నదని, ఉదయ 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పేపర్ ఒకటి, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పేపర్ -2 పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 9-30, మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత ఎట్టి పరిస్థితులలో కూడా పరీక్షా కేంద్రాల లోపలకు అనుమతించబడరని తెలిపారు. విద్యార్థులు పరీక్షకు ఒక రోజు ముందుగానే తమ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించుకోవాలని సూచించారు. ఓఎంఆర్ షీట్ పైన బ్లాక్ పాయింట్ పెన్నుతో మాత్రమే బబుల్ చేయాలని, ఓఎంఆర్ షీట్లో అన్ని వివరాలను నింపాలని సూచించారు. తమ వెంట హాల్ టిక్కెట్స్ తప్పనిసరిగా తేవాలని, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, వాచీలు, సెల్ ఫోన్లు తేకూడదని, స్క్రైబ్ కావలసిన వారు ఒక రోజు ముందుగానే పరీక్షా కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్‌ను సంప్రదించాలని సూచించారు. హాల్ టికెట్ పై ఫొటో ప్రింట్ రాని వారు ఫోటోను హాల్ టికెట్ పై అతికించి గజిటెడ్ సంతకం చేయించాలని, ఏదైనా గుర్తింపు కార్డుతో ముందుగానే జిల్లా విద్యాశాఖ అధికారిని సంప్రదించాలని తెలిపారు. అన్ని సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో వుంటుందని, వైద్య శాఖ ద్వారా ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పూర్తి బందోబస్తుతో పరీక్షలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. అభ్యర్థులు కానీ, పరీక్ష నిర్వహణ సిబ్బంది కానీ అవకతవకలకు పాల్పడితే యాక్ట్ 22 ప్రకారం చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.

కేసుల భారం తగ్గించడానికే జిల్లా అదనపు కోర్టు ప్రారంభం

- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే



నవతెలంగాణ-హుజూర్‌నగర్

కేసుల భారాన్ని తగ్గించడానికి కోర్టుల సంఖ్యను పెంచాల్సి వస్తుందని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరాదే అన్నారు.మంగళవారం హుజూర్‌నగర్ జిల్లా కోర్టును వర్చువల్‌గా ప్రారంభించి మాట్లాడారు.ఇక్కడ జిల్లా కోర్టు ప్రారంభమైన తదుపరి ఈ ప్రాంత వాసులకు సౌకర్యవంతంగా ఉండడమే కాకుండా సత్వర న్యాయం లభించడానికి సులభతరమైందన్నారు.హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్‌కుమార్, జస్టిస్ లక్ష్మణ్ సూర్యాపేట జిల్లా పోర్టు పోలియో జడ్జి జస్టిస్ శ్రీ సుధా జస్టిస్ సృజన తదితరులు మాట్లాడారు అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్‌కు జిల్లా అడిషనల్ కోర్టు మంజూరు విషయంలో హుజూర్‌నగర్‌కు అడిషనల్ జిల్లా కోర్టు రావడానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి చేసిన కృషి మరువలేనిదన్నారు.ఆయన కృషిని ఈ ప్రాంతవాసులంతా గర్వించదగిందన్నారు.ఈ కోర్టు మంజూరువల్ల ఈ ప్రాంతంలోని ఏడు మండలాల ప్రజలకు సత్వర న్యాయ సేవలు అందుతాయన్నారు.ఇటీవల జరిగిన లోక్ అదాలత్ విజయవంతం కావడానికి న్యాయవాదులు చేసిన కృషి మరువలేనిదన్నారు.జిల్లావ్యాప్తంగా పదివేల కేసులు రాజీ అవుతాయని భావించగా అందుకు భిన్నంగా 18 వేల కేసులు పరిష్కారం కావడంతో రాష్ట్ర స్థాయిలో ఏడో స్థానం సాధించామన్నారు. కోదాడ పట్టణంలో నాలుకోట్ల భవనాల నిర్మాణానికి అదేవిధంగా తుంగతుర్తి లో కోర్టు భవనానికి త్వరలో భూమి పూజ చేస్తామన్నారు .బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రామిరెడ్డి స్వాగత ఉపన్యాసం చేస్తూ హుజూర్‌నగర్‌కు అడిషనల్ జిల్లా కోర్టు మంజూరుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్,ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాజేంద్రప్రసాద్, అడిషనల్ ఎస్పీ మేక శ్రీనివాసరావు,డీఎస్పీ ప్రకాష్, సీఐ రామలింగారెడ్డి,ఏడు మండలాల ఎస్సైలు ,బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ఏజీపీలు ఉప్పల గోపాలకృష్ణమూర్తి,అంబటి శ్రీనివాస్‌రెడ్డి, న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు, కె.వేణు, చింతలపూడి సుధాకర్, సీహెచ్.యాదగిరి, కమతం నాగార్జున, కె.బాలకృష్ణ, జక్కుల వీరయ్య, నగేష్,ఓదారి యాదగిరి,జక్కుల నాగేశ్వర్‌రావు, మహిళా న్యాయవాదులు ప్రదీప్తి రమాదేవి, రేణుక, దీప్తి, హుజూర్‌నగర్ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కోదాడ,సూర్యాపేట, తుంగతుర్తి, ఆలేరు, భువనగిరి, రామన్నపేట, చౌటుప్పల్, నకిరేకల్ ,నల్లగొండ,దేవరకొండ, నిడమనూరు, మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటు ప్రాధాన్యతపై సృజనాత్మక పోటీలను నిర్వహించాలి

- గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం
- అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రానున్న ఎన్నికలలో ఓటు, దాని ప్రాధాన్యతపై యువతకు చైతన్యం కలిగించేందుకు సృజనాత్మక పోటీలను నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్, డిగ్రీ, రెసిడెన్షియల్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, స్వీప్ నోడల్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరుగా నమోదు ఓటు హక్కు వినియోగంపై యువత భాగస్వామ్యం పెంపొందించేందుకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందన్నారు. భవిష్యత్తు ఓటర్లు నూతన ఓటర్లుగా ఉన్న యువత ప్రజాస్వామిక ఎన్నికల విధానం ఆవశ్యకతపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రతి కళాశాలలో ప్రిన్సిపల్స్, అధ్యాపకులు తమ విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు ఈఎల్ సీ (ఎలక్ట్రోరల్ లిటరేటరీ క్లబ్బు)లను ఏర్పాటు చేయాలని సూచించారు. అందులో భాగంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ పోటీలు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ఉంటాయని వివరించారు. పోటీలలో భాగంగా నాటక ప్రదర్శన జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతిగా రూ.10వేలు, రెండవ బహుమతిగా 8వేల రూపాయలు, మూడో బహుమతిగా 5వేల రూపాయలతో పాటు ప్రశంసా పత్రంను అందజేస్తామని తెలిపారు. కవిత్వం, పాటల రచన, మొదటి బహుమతి 5000, రెండో బహుమతి 4000, మూడో బహుమతి 3000 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి రాష్ట్రస్థాయిలో కూడా బహుమతులు లభించే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి నిర్దేశం మేరకు ఎన్నికల అవగాహన పై క్రియా థాన్ పేరిట పోస్టర్, వీడియో మేకింగ్ ఒక్క నిమిషం నిడివి గల తయారు చేసినందుకు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మైన వాటికి మొదటి,రెండవ,మూడవ బహుమతి అంద చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో యువతను ఓటర్లను చైతన్య పరిచేందుకు జాతీయ కబడ్డీ క్రీడాకారిని కుమారి నౌషన్, ప్రముఖ కవి, రచయిత, రిటైర్డ్ ప్రిన్సిపల్ సుంకిరెడ్డి నారాయణరెడ్డిలను ప్రచారకర్తలుగా నియమించినట్లు తెలిపారు. పోటీల నిర్వహణకు క్షేత్రస్థాయిలో రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్‌ఓలు(తహశీల్దార్లు) సహకరిస్తారని తెలిపారు. ఎలక్షన్ హెల్ప్ లైన్ నంబర్ 1950 ద్వారా కూడా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, ప్రచారకర్త సుంకిరెడ్డి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి కళాకారులతో సమావేశం...

ఎన్నికలలో ఓటు హక్కు ప్రాధాన్యత పై,నైతిక ఓటింగ్‌పై యువత, ఓటర్లను చైతన్యం చేసేందుకు తమ ఆట పాటల ద్వారా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వీసీ హాల్‌లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పాటలు రాయడం, పాడడం ద్వారా ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంచేలా కళాశాలల్లో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ శ్రీనివాస్, ప్రముఖ కవి రచయిత సుంకిరెడ్డి నారాయణరెడ్డి, డీఆర్డీఓ డీపీఎం అరుణ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యమందిస్తున్న ఏకైక ప్రభుత్వం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం



దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అందించని విధంగా కెసిఆర్ ప్రభుత్వం ఉచిత వైద్య, విద్య అందజేస్తుందని మునుగోడు ఎమ్మెల్యే పూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆసుపత్రిలో మహిళా ఆరోగ్య క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్యం అందజేస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం దన్నారు.కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబ సుభిక్షంగా ఉంటుందన్నారు.రూపాయి ఖర్చు లేకుండా ఏడు రకాల పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.571 కోట్లు మంజూరు చేయించానన్నారు. ఇప్పటికి రూ.2వందల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. మిగతా నిధులన్నీ సద్వినియోగంగా ఖర్చు చేయాలంటే వచ్చే సాధారణ ఎన్నికల్లో టిఆర్ఎస్ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వీరమల్ల భానుమతి,ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య,సర్పంచులు దోనూరు జైపాల్ రెడ్డి,సామల భాస్కర్, మైల యాదవ రెడ్డి,దేవీలాల్,ఒగ్గు గణేష్, పీఏసీఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ బ్యాంక్ అకౌంట్ ఉండేలా చూడాలి

- జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ఉండేలా బ్యాంకర్స్ చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మెన్‌ఎలిమినేటి సందీప్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్స్ ప్రత్యేక సమీక్షా సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. మారు మూల ప్రాంతాల నుండి పట్టణ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగివుండేలా చర్యలు తీసుకోవాలని, జీరో బ్యాలెన్స్ అకౌంట్స్ ఓపెన్ చేసి డిజిటల్ బ్యాంకింగ్ సేవలందించాలని సూచించారు. అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాల ఏర్పాటుతో ఇప్పటి వరకు బ్యాంక్ సేవలు పొందని అర్హులైన వారికి బ్యాంక్ ఖాతాలు ఓపెన్ చేయాలని సూచించారు. జిల్లాలోని ఓటర్ల జాబితాలననుసరించి బ్యాంక్ ఖాతాలు లేనివారిని గుర్తించాలని తెలిపారు. ఈ నెలాఖరులోగా రైతు ఋణ మాఫీ నగదు లబ్దిదారులకు అందేలా చూడాలని, పంట ఋణాలు ఈ నెలాఖరులోగా రెన్యువల్ చేయాలని సూచించారు. వ్యవసాయశాఖకు సంబంధించి తిరస్కరించబడిన 383 మంది రైతులకు సంబంధించిన ఋణమాఫీ నగదు వారికి అందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖకు, బ్యాంకర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజరు రామకష్ణ, జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా పరిశ్రమలు అధికారి శ్రీలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి శ్యాంసుందర్, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కష్ణ, మెప్మా పిడి రమేశ్, రిజర్వు బ్యాంక్ ప్రతినిధి విభవ్ వ్యాస్, నాబార్డు డిడిఎం వినయకుమార్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలు భేష్

- స్వయంసమృద్ధిలో ఏపూర్ అద్భుతం

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్



మండలంలోని ఏపూర్ గ్రామపంచాయతీ జాతీయస్థాయిలో మహిళా విభాగంలో జాతీయ పంచాయతీ అవార్డు గెలుచుకోవడంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి ఆ రాష్ట్ర పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ అధికారులు, గ్రామ పంచాయతీ సర్పంచులు ఆత్మకూరు(ఎస్) మండలంలోని ఏపూర్ గ్రామాన్ని సందర్శించి పలు పథకాలను పరిశీలించారు. స్థానిక గ్రామపంచాయతీలో నిర్వహించిన సమావేశంలో మహిళా విభాగంలో జాతీయస్థాయిలో ఈ గ్రామానికి అవార్డు పొందడం, అవార్డు రావడానికి ఏ విధంగా కృషి చేశారని గ్రామ పాలకవర్గాన్ని అడిగి తెలుసుకున్నారు. దానికి సర్పంచ్ అలాగే పంచాయతీ కార్యదర్శి గ్రామంలో మహిళల కోసం చేసినటువంటి అభివృద్ధి పనులను అలాగే మహిళలు ఆర్థికంగా ఎలా స్వయం సమృద్ధి సాధించారో వారికి వివరించారు.అనంతరం గ్రామ వీధులలో తిరుగుతూ గ్రామంలోని మహిళా పార్క్, అంగన్వాడీ సెంటర్, మహిళా వ్యాయామశాల, చిల్డ్రన్స్ పార్క్, హెల్త్ సబ్ సెంటర్, వైకుంఠదామం,నర్సరీ, సెగ్రిగేషన్‌షెడ్ చేపట్టిన పనులు అద్భుతంగా ఉన్నాయన్నారు.గ్రామపంచాయతీ నర్సరీ, ప్రతి సంవత్సరం ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ ప్రక్రియ గురించి తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో కూడా పలు పథకాల అమలుకు కృషి చేస్తామన్నారు.ఏపూర్ నందు బతుకమ్మఘాట్‌లో బృందం సభ్యులు మహిళలతో కలిసి బతకమ్మ ఆడారు.ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ నుండి జిల్లా పంచాయతీ అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు,జెడ్పీ సీఈఓ జి.సురేష్, జిల్లా పంచాయతీ అధికారి ఎస్.యాదయ్య, డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ, డివిజనల్ పంచాయతీ అధికారి వి.సాంభిరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్సూర్‌నాయక్, సర్పంచ్ సానబోయిన రజిత, మండల పంచాయత్ అధికారి సుధాకర్ , పంచాయతీ కార్యదర్శి ఉమా పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్య క్లినిక్ ప్రారంభం

నవతెలంగాణ-చండూరు

స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో మహిళా ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. నారాయణపురం, చండూర్ మండలంలో దాదాపు 35 మంది లబ్దిదారులకు 14 లక్షల విలువగల సీఎం సహాయనిది చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ ఖాజా మూహిదిన్, కౌన్సిలర్ తో కల వెంకన్న, కోడి వెంకన్న, కొండ్రెడ్డి యాదయ్య వైద్యాధికారి రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి

పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం పురపాలక కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న తరణములో రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా ప్రభుత్వం కషి చేస్తుందన్నారు పేదలు కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక ఎంతోమంది ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు మహిళలు మహిళ ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ప్రజా సంక్షేమ కోసమే ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మండలపరిధిలోని వంకమామిడి గ్రామంలో ఇటీవల చెరువులో పడి చనిపోయిన గాలి అబ్బయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు కుటుంబానికి అండగా ఉండి ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జెడ్పిటిసి కోట పుష్పలత వైస్ ఎంపీపీపాక వెంకటేశం.మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి మండల పార్టీఅధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఎంపిటిసి బత్తుల మా దేవి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండలానికి చెందిన మేకల శ్రీధర్‌రెడ్డి అనే వ్యక్తి ఇటీవల రోడ్డుప్రమాదానికి గురైనాడు. ఈ ప్రమాదంలో అతని తలకు తీవ్రమైన గాయం అయ్యి ఆస్పత్రిలో చేరాడు. ఈ విషయం తెలుసుకున్న చేగూరి మల్లేశం మంగళవారం అతడికి చికిత్స కోసం అతని కుటుంబ సభ్యులకు రూ.20వేల ఆర్థిక సహాయం అందించారు. ఆర్థికసాయం అందించిన వారిలో అజయ్, పరమేష్, వెంకటేష్, అమర్, స్వామి, వినయ్ తదితరులు ఉన్నారు.

గణేష్ మండపాల ఏర్పాటుకు అప్లై తప్పనిసరి

- ఎస్సై శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం

వినాయక చవితి పండుగ నేపథ్యంలో గణేష్ మండపాల నిర్వాహకులు మండపాల నిర్మాణానికి కచ్చితంగా ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని బొమ్మలరామారం ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండపాల ఏర్పాటుపై పోలీసులకు ఇంటిమేషన్ కోసం ఆన్‌లైన్ అప్లికేషన్ చేసుకోవాలని సూచించారు. మండపాల వివరలివ్వాలని తెలిపారు. ఈ నెల 14 లోపు ఆన్‌లైన్‌లో అప్లై చేయాలని వెల్లడించారు. నిర్వాహకుల వివరాలు, విగ్రహం ఎత్తు, నిమజ్జనం డేట్‌తో పాటు తదితర వివరాలు ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఇవ్వాలని అన్నారు.

'డబుల్ బెడ్రూమ్ ఇండ్లు పంచుతారా లేదా ?'

- పూస శ్రీనివాస్.

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడిన 2014 నుండి నేటి వరకు అరచేతిలో వైకుంఠం చూపించినదని "అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని 4800 మంది అర్హులకు కేవలం 480 ఇండ్లు లాటరి పద్ధతిలో గుర్తించి ఇండ్లు త్వరలో పంచుతామని కాలయాపన చేస్తున్నదాని "డబుల్ బెడ్ రూమ్" ఇండ్లు పంచుతారా పంచకపోతే శివసేనా పార్టీ ఆధ్వర్యంలో మేము ఇండ్లను పంచి గహ ప్రవేశము చేయిస్తామని "శివ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఉద్యమ జిల్లా రథసారధి పూస శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమము చేసి డి.టి.ఓ మంజుల కి వినతి పత్రం సమర్పించారు .త్వరలో గహ ప్రవేశాలకు ముహూర్తం నిర్ణయించి మేమే గహ ప్రవేశాలు చేయిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమములో హీరేకార్ హరికాంత్, నవీన్ కుమార్, ఆంజనేయులు, నర్సింగ్ తదితరులు ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణబద్ధులు కావాలి

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు కంకణ బద్ధులై ముందుకు సాగాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రెండు, మూడు మాసాలు అత్యంత కీలకమైనవని, పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలన్నారు. మత్స్య సొసైటీ జిల్లా డైరెక్టర్‌గా నూతనంగా ఎన్నికైన భైరబోయిన నరసింహ ను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, మందడి శ్రీనివాస్ రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు గాదె శోభారాణి, పున్న రమేష్, సంగిశెట్టి సుదర్శన్, గంప రామచంద్రారెడ్డి, అప్పం రామేశ్వరం, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గొంగిడి సునీత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



ఆరోగ్య తెలంగాణనే ప్రభుత్వ లక్ష్యం అని, మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి బి ఆర్ ఎస్ ప్రభుత్వం కషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం, యాదగిరి గుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆరోగ్య మహిళ క్లినిక్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి మంగళవారం స్త్రీల కోసం ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి, స్త్రీలకు చిన్నచిన్న ఆరోగ్యపరమైన సమస్యలు ఏమున్నా వాటిని పరిపూర్ణంగా పరీక్షలు చేయించి ఆరోగ్య మహిళగా తయారు చేయడానికి ప్రభుత్వం చేస్తున్న కషి మర్చిపోలేనిది అని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా ఇట్లాంటి ప్రయత్నం జరగలేదు కేసీఆర్ ప్రభుత్వం అడుగడుగునా మహిళలకు ఎలాంటి అవసరాలు ఉన్నాయని విషయం పట్ల చాలా శ్రద్ధ వహించి తల్లిదండ్రులకు అంటే కూడా చాలా లోతుగా ఆలోచించి ప్రతి అవసరాన్ని తీరుస్తూ ఆరోగ్యలక్ష్మి, అమ్మవడి వంటి అనేక పథకాల ద్వారా మహిళలని ప్రోత్సహిస్తున్నారు అని అన్నారు. క్యాన్సర్ లాంటి వ్యాధులకు ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి ప్రాథమిక స్థాయిలోనే సరియైన వైద్యం అందించినట్లయితే మహిళల ప్రాణం కాపాడే ప్రయత్నం చేస్తుంది అని అన్నారు. ఇంటి ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఇల్లంతా కూడా ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినయ్ కష్ణారెడ్డి, డి ఎం హెచ్ ఓ మల్లికార్జున్, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జడ్పిటిసి తోటకూర అనురాధ బీరయ్య, మున్సిపల్ కమిషనర్ బాలకష్ణ, మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేవేందర్ గౌడ్, కౌన్సిలర్లు గౌలికర్ అరుణ రాజేష్, ఆవుల మమతా సాయి యాదవ్, తాళ్లపల్లి నాగరాజు, బూడిద సురేందర్, కో ఆప్షన్ సభ్యులు గొర్ల పద్మ, డాక్టర్లు వంశీకష్ణ, పావని, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల బెదిరింపులకు బెదిరేది లేదు



బొమ్మలరామారం

- అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాల్సిందే
- రెండో రోజూ కొనసాగిన అంగన్వాడీల సమ్మె

నవతెలంగాణ-బొమ్మలరామారం

అధికారుల బెదిరింపులకు బెదిరేది లేదని, అంగన్వాడీల వేతనాలు పెంచే వరకు సమ్మె విరమించేది లేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు హెచ్చరించారు. 2వ రోజూ కొనసాగుతున్న సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఆలోపు కనీస వేతనం 26,000 అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. చట్టబద్ధంగా సమ్మె నోటీస్ ఇచ్చి 15 రోజుల తర్వాత సమ్మె చేస్తుంటే బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యకలశ్రీశైలం, కూలి సంఘం మండల నాయకులు సల్లూరి కుమార్, పోశమ్మ లక్ష్మి ,ప్రమీల, సునీత, నమీనా, మంజుల ,కర్ణ, బూలి, తదితరులు పాల్గొన్నారు

భూదాన్ పోచంపల్లి: కేంద్ర ప్రభుత్వం కార్మికుల పొట్ట గొట్టే విధంగా చేసిన అనేక చట్టాలను రద్దు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అన్నారు. మంగళవారం అంగన్వాడీల రెండో రోజు సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. వెంటనే ప్రభుత్వాలు స్పందించి అంగన్వాడీలకు కనీస వేతనాలతో పాటు ఆరోగ్య భీమా సౌకర్యం పీఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి సిఐటి జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సునంద రుక్మిణి జంగమ్మ వసంత పారిజాత మంజుల అన్నపూర్ణ స్వప్న మనెమ్మ సరితా పద్మ కళ్యాణి హేమలత మంగ చంద్రకళ పాల్గొన్నారు.

ఆలేరు టౌన్: అంగన్వాడీ టీచర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెల వేతనం 26 వేల రూపాయలు ఇస్తూ, ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సిఐటియు సీనియర్ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్ అన్నారు. ఆలేరు పట్టణంలో మంగళవారం తాసిల్దార్ కార్యాలయం ముందు, రెండవ రోజు అంగన్వాడి టీచర్లు ఆయాలు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి నిరవధిక సమ్మె దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, గంగుల. రామ, అనిత, సరిత ,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ ఉద్యమ కార్యాచరణ

నవతెలంగాణ-ఆలేరు టౌను

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ పట్టణంలో మంగళవారం షాదీ ఖానా, మైనార్టీ ఫంక్షన్ హాలులో, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆలేరు మాజీ శాసనసభ్యులు, జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్, డాక్టర్ కుడుదుల నగేష్ హాజరై మాట్లాడుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. సభ్యులు జనగామ ఉపేందర్ రెడ్డి, మొరిగాడి చంద్రశేఖర్ మాట్లాడుతూ 1952 నుండి ఆలేరు సమితి కేంద్రంగా వెలుగొందిందని గుర్తు చేశారు. అంతకు ముందు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి డిప్యూటీ తాసిల్దార్ ప్రణయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ కన్వీనర్ గా పసుపునూరు వీరేశం, కో-కన్వీనర్లుగా, మోరిగాడి చంద్రశేఖర్, చెక్క.వెంకటేష్, నీలం వెంకటస్వామి, బెజాడీ. కుమార్, తుంగ. కుమార్ , ఎండి. సలీం, కల్లెపు. అడవయ్యా, భోగ. సంతోష్, సముద్రాల. సత్యం, కామీటికారి.అశోక్, ఎండి, కుర్షిదు పాషా, యేలుగల. కుమారస్వామి, బడుగు. జహంగీర్,బాంబే. రవి,గుండు. మధుసూదన్, ఎం,రవికుమార్, బేతి.కష్ణహారి, ఎన్నికైనట్టు తెలిపారు.

'రాష్ట్రంలో కుటుంబపాలన సాగుతోంది'

- పలు గ్రామాల్లో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-వలిగొండ రూరల్

తెలంగాణలో కుటుంబ పాలన కొనసాగుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని నాతాళ్లగూడెం, నాగారం, గోకారం గ్రామాలలో బీజేపీ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ రావు మాట్లాడారు.రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త కషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఎన్ రెడ్డి, నాగెల్లీ సుధాకర్, పోతంశెట్టి రవీందర్, బందారపు లింగస్వామి, దంతురి సత్తయ్య, రాచకొండ కష్ణ, మైసోల్ల మత్యగిరి తదితరులు పాల్గొన్నారు.

డివైడర్ మధ్య చెట్లను పెంచడం మరిచారు

నవతెలంగాణ-ఆలేరు టౌన్



లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పట్టణం, మండలంలో హరితహారం కార్యక్రమం ఒకవైపు జరుగుతుంటే ఆలేరు పట్టణం లోని మెయిన్ రోడ్ పైన డివైడర్‌ల మధ్యలో చెట్లను పెంచడం పాలకులు, అధికారులు మరిచినట్లుంది. పట్టణంలోని డివైడర్ల మధ్య మొక్కలను నాటక పోవడంతో, పట్టణంలో డివైడర్ల మధ్య అంద వికారంగా మారింది. ఆలేరు పట్టణం సమీపంలో ఉన్న జిల్లా కేంద్రాలలో భువనగిరి, జనగాంలలో, యాదగిరిగుట్టలో సేంటర్ లైటింగ్ డివైడర్ల మధ్యలో పెరిగిన చెట్లు, అటు వైపుగా వెళ్లిన ఆలేరు పట్టణ ప్రజలకు కనువిందు చేస్తున్నాయి. ఆలేరు పట్టణంలో మాత్రం మొక్కలు నాటకపోవడంతో అంద వికారంగా మారిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మరోవైపు సదర్ కాంట్రాక్టర్ మెయింటెనెన్స్ సక్రమంగా నిర్వహించకపోవడంతో పట్టణమంతా రాత్రి అయితే చాలు చీకట్లు కమ్ముకుంటున్నాయి. భువనగిరి, యాదగిరిగుట్ట, జనగామలో లైటింగ్ ఏర్పాటులో ఒక నిబంధన, ఆలేరు పట్టణంలో సేంటర్ లైటింగ్ ఏర్పాట్లు లో ఒక నిబంధన ఉంటుందా అంటూ, ముక్కున వేలేసుకుంటున్నారు. పత్రికలలో, సోషల్ మీడియాలో స్ట్రీట్ లైట్ సమస్యపై ఎన్ని వార్తలు వచ్చినప్పటికీ, దున్నపోతు మీద వాన పడ్డట్టు అన్న , చందంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇతర ప్రధాన రహదారుల నిబంధనలకు అనుగుణంగా, సుగంధ భరితమైన, సుందరమైన మొక్కలు , పండ్ల మొక్కలు, పెంచాలని, ఆలేరు పట్టణ ప్రధాన రహదారులను , పట్టణ ప్రవేశం సాయిబాబా ఆలయం నుండి, రెడ్డిగూడెం , బీసీ కాలనీ, రైల్వే గేట్, మార్కెట్ యార్డు మీదుగా ఆలేర్ పట్టణంలోని బైపాస్ రోడ్డు వరకు, పట్టణంలోని ప్రధాన కూడళ్లలో , రహదారి మధ్యన ఎత్తైన ప్రహరీ గోడ నిర్మించి, మొక్కలు నాటి, సంరక్షించడంతోపాటు ప్రకాశవంతమైన వెలుగులకి ,సెంటర్ లైటింగ్ను ఏర్పాటు చేయడంతో పాటు , ప్రధాన కూడళ్ళు, డివైడర్ల నిర్మాణం ఏర్పాటు చేస్తూ, ఆలేరు పట్టణాన్ని పచ్చదనంతో అందంగా, సుందరంగా తీర్చిదిద్దాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలి

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అన్ని అర్హతలు కలిగిన నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ తక్షణమే ప్రకటించాలని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధి ఉంటే నాంపల్లి మండల రెవెన్యూ డివిజన్ గురించి మాట్లాడాలని రేపు నుండి అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే నిరవధిక దీక్షలకు మద్దతుగా కూర్చుని వాళ్ళ అభిప్రాయాన్ని తెలపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, గుమ్మడి రవీందర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బుషిపాక నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పన్నాల మల్లయ్య, పెరుమల్ల రాజు, జి యాదగిరి, ఎం శివ గౌడ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నక్ష బాటను సర్వే చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఆరెగూడెం నుండి చిన్న కాపర్తి గ్రామానికి వెళ్లే నక్షబాటను సర్వే చేయాలని సీపీఐ(ఎం) మండల నాయకులు లడే రాములు డిమాండ్ చేశారు. చిట్యాల మండల రెవెన్యూ తహశీల్దార్ దశరథకు ఆరెగూడెం గ్రామ అఖిలపక్ష నాయకులచే కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఆరెగూడెం గ్రామం నుండి ప్రగతి కాటన్ మిల్లు ముందు నుండి వెళ్లే నక్షబాట కొంతమంది రైతులు ఆక్రమించడం వల్ల బాట పూర్తిగా చెడిపోయిందని దీనివల్ల రైతులకు ఇరు గ్రామాల ప్రజలకు రవాణాకు ఇబ్బందిగా ఉన్నందన్నారు. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ సర్వేయరు ద్వారా నక్షబాట కొలిచి, హద్దులు నిర్వహించాల్సిందిగా కోరారు. లేనియెడల ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు పిశాటి మాధవరెడ్డి, ఆరెగూడెం గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాచమల్ల జానయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొలను జనార్దన్ రెడ్డి, నాగంపల్లి కిషోర్, మురాల శేఖర్, మురాల శీను, సాపిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేదు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్‌లో రైతులకు యూరియా కొరత లేకుండా పంపిణీ చేస్తున్నట్లు తాటికల్ పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ నుండి నేటి వరకు సుమారు పదివేల బస్తాల యూరియాను రైతులకు పంపిణీ చేసినట్లు చెప్పారు. మంత్రి జగదీశ్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో ఎరువుల కొరత లేకుండా చూస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పిఎసిఎస్ భవనంలో 1200 బస్తాల యూరియా నిలువ ఉందని, మరో 1600 బస్తాల యూరియా రానుందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా సెలవు దినాలలో కూడా యూరియాను అందజేస్తున్నట్లు చెప్పారు. రైతులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌కు సహకరించం


బీఆర్ఎస్‌లో ఇంకా కొనసాగుతున్న అసమ్మతి

నవ తెలంగాణ-దేవరకొండ

బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ గెలుపుకు సహకరించేది లేదని నేరేడు గుమ్ము మండల కొంతమంది అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం తీర్మానించారు. దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఓడిత్య దేవేందర్ నాయక్‌కు బీఆర్ఎస్ నుండి టికెట్ కేటాయించాలని మండలంలో కాచరాజుపల్లి గ్రామంలో ఎంపిటిసి బిక్కునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సమావేశంలో తీర్మానం చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతో పార్టీకి ప్రజలు నష్టం కలుగుతుందని ఆయన ఇచ్చిన టికెట్ పై పునరాలోచన చేయాలని కోరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో అభ్యర్థిని మార్చాలని లేనిచో పార్టీకి తీవ్ర నష్టం వాటిళ్లుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, యంపీపి జాని యాదవ్, రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాదగిరి రావు, చెరుకుపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి, సర్పంచుల పోరం అధ్యక్షులు దామోదర్ రావు, యంపిటిసి హన్మంతు రెడ్డి, వీరా రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు చెన్నయ్య, జాను, కంబాలపల్లి మాజీ సర్పంచ్ బిక్కు నాయక్, పడమటిపల్లి మాజీ సర్పంచ్ ధర్మ నాయక్, మాజీ సర్పంచ్ కడారి రాములు, తెల్దేవరపల్లి భరత్ కుమార్, బాలు నాయక్, చిత్రియాల పాపయ్య, చెన్నయ్య, రాములు, తిరుపతయ్య, మాకట్ లాల్, హరి, శంకర్, లక్షణ నాయక్, ఎనినల్ల రమేష్, వంశీ, చింతకుంట్ల రాకేష్, ఎర్ర రాకేష్, ఆంజనేయులు, మహేష్, నారమోని మహేష్ యాదవ్, శాఖిల్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-నకిరేకల్



చేనేత కార్మికుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం నకిరేకల్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం 64వ వార్షిక, 83వ సాధారణ మహాసభలు ఆ సంఘం డయింగ్ భవనంలో చేనేత జౌళి శాఖ అభివృద్ధి అధికారి జే. రంజిత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలలో చేనేత పారిశ్రామికులు, పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సంఘ అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడి ద్వారక్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్, ఎన్ డి సి సి బి నకిరేకల్ బ్రాంచ్ మేనేజర్ ఎన్.యాదగిరి, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు మూడు దుడ్ల సత్తయ్య, చిలుకూరి లక్ష్మీనరసయ్య, రావిరాల మల్లయ్య, నాయకులు దొంత పద్మయ్య, చిలుకూరు అంజయ్య, సదానందం, దుస్స సత్యనారాయణ, ఎలగందుల కృష్ణమూర్తి, చిలుకూరు జనార్దన్, పొట్టబతుల వెంకటేశం, సహకార సంఘం మేనేజర్ పులిపాటి యాదగిరి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తాళం పగలగొట్టించిన పంచాయతీ కార్యదర్శి

- ప్రశ్నించే గొంతులను నొక్కిందుకే ప్రభుత్వం కుట్ర
- వీఓలకు బాధ్యతలు అప్పగింత
- న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు ఉద్యమం కొనసాగిస్తాం



నవతెలంగాణ-మునుగోడు

అంగన్‌వాడీ కేంద్రాలలో పని చేసే అంగన్వాడీ ఆయా, టీచర్లు ఏండ్ల తరబడి చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రా డ్యూటీ చెల్లించాలని పలు డిమాండ్లతో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ వెల్ఫర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు గత రెండు రోజులుగా సమ్మెబాట పట్టారు. సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ, ఆయా టీచర్ల స్థానాలలో గ్రామాలలో మహిళా సంఘాలలో పనిచేసే వీవోలతో అంగన్‌వాడీ కేంద్రాలను కొనసాగించాలని కలెక్టర్ ఆదేశాలతో మండలంలోని చోల్లేడు గ్రామంలో అంగన్‌వాడీ-1 కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి ఆయా, టీచర్ సమ్మెలో పాల్గొనగా ఆ గ్రామ కార్యదర్శి అనిత అంగన్‌వాడి కేంద్రంలో స్వాధీనం చేసుకునేందుకు అంగన్‌వాడీకి వేసిన తాళాని ఇనుపరాడుతూ పలగొట్టి అంగన్‌వాడీలో ఉన్న సామాగ్రిని వీవోలకు అప్పజెప్పారు. అంగన్‌వాడీ ఆయా, టీచర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని చేసే సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకే ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు అంగన్‌వాడీ టీచర్స్ ఆయాలు విమర్శించారు. తక్షణమే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

కలెక్టర్ ఆదేశాల మేరకే అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించాం

భాస్కర్ (ఎంపీడీవో మునుగోడు)

అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీ బాలింతలకు, చిన్నారులకు అంగన్‌వాడీ ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ కేంద్రాల నుండి వీవోల ద్వారా అందించాలని కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజాప్రతినిధుల సమక్షంలో స్వాధీనం చేసుకొని గ్రామంలోని వీవోలకు బాధ్యతలను అప్పగించాం.

ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు ప్రభుత్వం కుట్ర...

నెల్లికంటి సత్యం (సీపీఐ జిల్లా కార్యదర్శి)



నిజాం రాజులను తలపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు కుట్ర చేస్తున్నది. సంవత్సరాల తరబడి నుండి చాలీచాలని జీతాలతో అంగన్వాడీలో పనిచేస్తున్న ఆయా టీచర్ల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె బాట పడితే సమస్యకు పరిష్కారం చూపించాల్సిన ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు వీవోలతో అంగన్వాడీలను నడపాలని ఆదేశించడం సిగ్గుచేటు.

చంద్రబాబు చరిత్రను మర్చిపోకు చంద్రశేఖర్‌రావు

చిన్నపాక లక్ష్మీనారాయణ (సీఐటీయూ జిల్లా అధ్యక్షులు)



చంద్రబాబు ప్రభుత్వం హయాంలో అంగన్‌వాడీ ఉద్యోగులు ఉద్యమాలకు పిలుపునిస్తే అంగన్‌వాడీ ఉద్యోగులపై గుర్రాలతో తొక్కించి నిర్బంధాల ద్వారా అణచివేయాలని చూసిన చంద్రబాబుకు ఏ గతి పట్టినదో కేసీఆర్ గుర్తుపెట్టుకోవాలని గుర్తు చేశారు. చరిత్రను మర్చిపోయి అంగన్‌వాడీ ఉద్యోగులను భయభ్రాంతులతోపాటు, ఇబ్బందులు, వేధింపులతో ఉద్యమాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తే చంద్రబాబు గతి చంద్రశేఖర్‌కు కూడా తప్పదు.



అల్లు అర్జున్‌కు జాతీయస్థాయి ఉత్తమ అవార్డు రావడం గర్వకారణం

డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-హాలియా

సినీ ఐకాన్ సార్ అల్లు అర్జున్‌కు జాతీయస్థాయి ఉత్తమ చలనచిత్ర అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణమని అల్లు అర్జున్ మామ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా హాలియా పట్టణంలోని లక్ష్మీ నరసింహ గార్డెన్‌లో కెసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అల్లు అర్జున్ అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సినీ రంగంలో ఎన్టీ.రామారావు, నాగేశ్వరరావు, నాగయ్య, ఇలాంటి ఎందరో మహానుభావులు ఉన్నప్పటికీ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల భాగంగా జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నారు. కెసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు స్కూల్ బ్యాగులు సామాగ్రిని అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, క్రికెట్ కిట్, వాలీబాల్ కిట్లను డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అందజేశారు. అనంతరం ఆయనను పలువురు పూలమాల శాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దవరం ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు రావుల బిక్షం యాదవ్, మాజి జెడ్పిటిసి. ఎంపీటీసీ పురం జిల్లా అధ్యక్షులు రావుల రాంబాబు యాదవ్, సర్పంచులు ఆర్ భాస్కర్, బి శ్రీనివాస్ రెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి,టీ జ్యోతి లింగారెడ్డి, కే విజయ్ యాదవ్, కే కృష్ణ ప్రసాద్, ఎక్స్ ఎంపిటిసి గుర్రం హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఓట్ల కోసం బీఆర్ఎస్, బీజేపీ డ్రామాలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే టికెట్లలో మహిళలకు ఎన్ని కేటాయించారో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేయాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు మహిళా ఓట్ల కోసం బిఆర్ఎస్,బిజెపి పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు బిఆర్ఎస్ 30శాతం సీట్లు కేటాయించకుండా కల్వకుంట్ల కవిత కేంద్రంలో 30శాతం సీట్లు కేటాయించాలని కోరడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో గాని మహిళలకు 30 శాతం సీట్లు కేటాయించలేదని తెలిపారు. మహిళలకు ప్రాధాన్య తెచ్చిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల తాళం పగలగొట్టిన అధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి సమ్మె చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసీడీఎస్, మెప్మా అధికారులు మంగళవారం ఎన్ఎస్పీ క్యాంప్ సెక్టార్ పరిధిలోని 1 వ సెంటర్ తాళాలను పగలగొట్టారు. కేంద్రంలో ఉన్న ఫుడ్ బాధ్యతలను ఆర్పీ సౌజన్యకు అప్పగించినట్లు సీడీపీఓ మమత, టీఎంసీ బక్కయ్య తెలిపారు. వీరి వెంట సీఈఓ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ లీల కుమారి తదితరులు ఉన్నారు.

ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్‌కు రూ. 10 వేలు చెల్లించాలి

నవతెలంగాణ-నకిరేకల్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మాదిరిగా తెలంగాణ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు రూ. పదివేలు ఇన్సూరెన్స్ కోసం తక్షణమే చెల్లించాలని ప్రజా పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక గుడిపాటి ఫంక్షన్ హాల్ లో కట్టంగూర్, నకిరేకల్, కేతపల్లి మండలాల ఆటో డ్రైవర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఆటో డ్రైవర్ల బాధలు తెలిసే విధంగా డ్రైవర్లంతా సంఘటితంగా ఉండి పోరాటం సాగించాలన్నారు. దేశగాని రవీందర్ గౌడ్ అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో సమితి నియోజకవర్గ అధ్యక్షుడు దుర్గం జలంధర్, ఎర్రమాద శ్రీనివాస్ పటేల్, చిట్టిమళ్ళ శ్రవణ్ కుమారయోధ, ఎన్నమళ్ళ ప్రదీప్, ఉయ్యాల లింగస్వామి గౌడ్, కల్మెర చంద్రయ్య, రాములు, మహమ్మద్ జానీ, లెంకల శ్రీనివాసరెడ్డి, కొండ జానయ్య గౌడ్, పెరుమాళ్ళ ప్రేమ్ కుమార్, చింత అర్వపల్లి, మేడి శ్రీనివాస్, కొండూరు సత్తయ్య, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు రక్త పరీక్షలు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం అడవిదేవులపల్లి మండలంలో గల కస్తూర్బ స్కూళ్లలోని కిశోర బాలికలకు ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగమణి పోషకాహారాలపై అవగాహణ కల్పించి ఏఎన్ఎం జానకితో రక్త పరీక్షలు చేయించారు. హిమోగ్లోబిన్ శాతం పర్సంటేజ్ పెరగాలంటే పిల్లలు సరైన ఆహారం తీసుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్కూల్ టీచర్స్ సుశీల, సరిత, లీలకుమారి, అంగన్వాడీ టీచర్స్ నారాయణమ్మ, శోభ, రమాదేవి, మనమ్మ, రేణుక, కిశోర బాలికలు పాల్గొన్నారు.